AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు,
నియోజకవర్గం ఇన్చార్జిలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్: 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 225 కర్నూలు : చీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 23 ఆగష్టు 2024 పేజీలు : 8, వెల : రూ. 2
Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం తగదు..

### అచ్యుతాపురం ఘటనపై ఎమ్మెల్సీ బొత్స ఫైర్

అచ్యుతాపురం(**అఖండ భూమి**)


2 పేజీ లో

## ప్రధాని మోడీ సర్కారుపై వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు

అమరావతి (**అఖండ భూమి**)


2 పేజీ లో

## ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం.. 24 మంది మున్సిపల్ కమిషనర్ల బదిలీ




అమరావతి (**అఖండ భూమి**)
రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం మునిసిపాలిటీపై దృష్టి కేంద్రీకరించింది. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 24 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీల్లో భాగంగా పలువురు కమిషనర్లను మాతృశాఖకు బదిలీ చేయగా, మరికొందరిని మున్సిపల్ శాఖ డైరెక్టర్‌కు రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసింది

ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం
తీవ్ర గాయాలైనవారికి రూ.50 లక్షల చొప్పున పరిహారం
స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షల చొప్పున పరిహారం
అచ్యుతాపురం ఫార్మా ప్రమాద బాధితులను పరామర్శ
ప్రమాద వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు.
ధైర్యంగా ఉండాలని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

విశాఖపట్నం/అచ్యుతాపురం: (**అఖండ భూమి**)
అచ్యుతాపురం ఫార్మా ప్రమాద బాధితులను మెడికవర్ ఆస్పత్రిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు( గురువారం) పరామర్శించారు. ప్రమాద వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అన్నివిధాలా చూసుకుంటుందని బాధితులకు సీఎం భరోసా ఇచ్చారు. ఎంత ఖర్చు అయినా రక్షించుకుంటామని హామీ


2 పేజీ లో

## స్పోర్ట్స్ లోగోను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ (**అఖండ భూమి**)
:రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ లోగోను గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో ఆవిష్కరించారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ ఇండియా యూనివర్సిటీ నెలకొల్పేందుకు సన్నహకాలు జరుగుతున్న నేపథ్యంలో.. తెలంగాణ



2 పేజీ లో

## కోనసీమ జిల్లాలో నేడు సీఎం చంద్రబాబు పర్యటన..షెడ్యూల్ ఇదే!

కోనసీమ జిల్లా(**అఖండ భూమి**)
ఏపీ సీఎం చంద్రబాబు శుక్రవారం అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో రేపు ఉదయం 11 గంటలకు ఉండవల్లి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సీఎం


2 పేజీ లో

## ఆ జిల్లాలో ఉద్రిక్తత వాతావరణం..మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు



అనంతపురం (**అఖండ భూమి**)
అనంతపురం జిల్లా తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అడుగుపెట్టగానే ఉద్రిక్తతలు చోటు చేసుకోవడం తెలిసిందే. ఈ క్రమంలో జరిగిన ఘర్షణలపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్ మాట్లాడుతూ..ఒక మాజీ ఎమ్మెల్యే తన సొంత ఇంటికి వెళ్లే పరిస్థితులు రాష్ట్రంలో లేవని విమర్శించారు. తాడిపత్రిలో జరిగిన ఘటనే దీనికి ఉదాహరణ అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఎస్పీకి సమాచారం ఇచ్చి వెళ్లిన టీడీపీ మూకలు అడ్డుకున్నాయని జగన్ ఆరోపించారు. తాడిపత్రిలో వైసీపీ నాయకుడి ఇంటిని తగలబెట్టారని, వాహనాలు ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని దారుణాలు జరుగుతుంటే నేరం చేయాలంటేనే భయపడాలంటూ చంద్రబాబు కబుర్లు చెబుతున్నారు. ఇంతకన్నా దారుణం ఏముంటుందని వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

## ఫార్మా కంపెనీపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్


2 పేజీ లో

అచ్యుతాపురం(**అఖండ భూమి**)
అచ్యుతాపురం ఫార్మా కంపెనీపై ఏపీ ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకోవడానికి సిద్ధమైంది. గురువారం ప్రమాద ఘటనా స్తలాన్ని పరిశీలించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.. ఇంతవరకు కంపెనీ నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీ వేస్తున్నట్టు ప్రకటించారు. ఫార్మా కంపెనీలో నిబంధనల మేరకు ఎస్వోపి అనుసరించలేదని అన్నారు. కార్మికుల భద్రతకు ఎలాంటి

## విశాఖలో పరిశ్రమల మీద నిఘా పెడతాం

### రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు

దేశంలోనే మొదటిసారి భారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభల నిర్వహణ
ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులకు ఆమోదం
9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన
స్వయంసమృద్ధితో పంచాయతీలు కళకళలాడాలి
గ్రామాలకు ఆదాయం, అభివృద్ధి పెంచేలా ప్రణాళిక
పంచాయతీల పునరుజ్జీవానికి నలుదిశలా విప్లవం
గ్రామ ప్రత్యేకతలకు బ్రాండ్ రావాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశం
సోషల్ ఆడిట్ పకడ్బందీగా చేపడతాము
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

2 పేజీ లో

అమరావతి (**అఖండ భూమి**)



# ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం తగదు..

అచ్యుతాపురం ఫార్మా ప్రమాదంపై ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీ ప్రమాద క్షతగాత్రులను, వారి కుటుంబాలను విశాఖ కేజీహెచ్‌లో పరామర్శించిన బొత్స.. ప్రమాదంపై పాలక పార్టీ తీరు బాధాకరమని విమర్శించారు. బాధితులను ప్రభుత్వం పట్టించుకోలేదని, నష్టపరిహారంపై ఇప్పటివరకూ క్లారిటీ ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. బాధితులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. ప్రమాదానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, కంపెనీపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని బొత్స సూచించారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి నష్టపరిహారం చెల్లించాలని ఇప్పటికే తమ పార్టీ అధినేత జగన్ డిమాండ్ చేశారని చెప్పారు. మృతుల కుటుంబాలను ఇప్పటివరకూ స్థానిక టీడీపీ నాయకులు పరామర్శించకపోవడం మంచి సంప్రదాయం కాదని బొత్స విమర్శించారు

# ప్రధాని మోడీ సర్కారుపై వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు

ప్రధాని మోడీ సర్కార్‌పై వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. కార్పొరేట్ జలగల రిమోట్ కంట్రోల్‌తో ఈ ప్రభుత్వం నడుస్తోందని ఆమె విమర్శించారు. ప్రధాని మోడీ, కేంద్రమంత్రి అమిత్ షా విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఈడీ కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన షర్మిల ”నాడు, బ్రిటిష్ వారిపై నిస్వార్థంగా పోరాడి, స్వేచ్ఛయే లక్ష్యంగా అలుపెరగని సుదీర్ఘ సమరం చేసి, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, ఈరోజు, మరోసారి, ప్రజాధనాన్ని లూటీ చేస్తూ, ప్రజల ఆస్తులను విచక్షణారహితంగా దోచుకుంటున్న కార్పొరేట్ జలగలు, వారి చేతిలోనున్న రిమోట్ కంట్రోల్‌తో నడుస్తున్న మోడీ సర్కారుపై కాంగ్రెస్ పార్టీ మరొక పోరాటం సాగిస్తోందని పోరాటం పేర్కొన్నారు. 'సెబీ చీఫ్ మాధబి పూరీపై వచ్చిన తీవ్ర ఆరోపణలపై విచారణ జరపకుండా, అదానీ పెట్టుబడులకు సంబంధించి ఆమె పాత్ర గురించి యావత్ దేశం నిరసన తెలుపుతున్న వేళ, నిమ్మకు నీరెత్తకుండా, మౌనం వహిస్తూ, పైపెచ్చు అటు ఆమెను, ఇటు అదానిని కాపాడే కుటిల ప్రయత్నాలను చేస్తున్న మోదీ సర్కారు దివాళాకోరుతనాన్ని నిరసిస్తూ, ఇండియా కూటమి నేడు దేశవ్యాప్తంగా ఈ డి ఆఫీసుల ఎదుట ధర్నాలు నిర్వహిస్తోంది.' అని షర్మిల ఆరోపించారు. 'దేశంలోని 10 కోట్ల మంది పెట్టుబడిదారుల ఆందోళనను ఏమాత్రం పట్టించుకోకుండా, నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తున్న బీజేపీ సర్కారును నిలదీస్తూ, మాదబీ పూరి విషయంలో వెనువెంటనే జె పి సి వేసి, సిబిఐ, ఈడీ సమగ్ర విచారణకు ఆదేశించాలి.' అని షర్మిల డిమాండ్ చేశారు.

# కోనసీమ జిల్లాలో నేడు సీఎం చంద్రబాబు పర్యటన..షెడ్యూల్ ఇదే!

చంద్రబాబు బయలుదేరతారు. దీంతో 11.40కి కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 11.50కి వానపల్లిలోని పల్లాలమ్మ గుడి వద్దకు వస్తారు. 11.50 నుంచి 1.30 గంటల వరకు గ్రామ సభలో పాల్గొంటారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. 2 గంటల నుంచి 2.20 వరకు ప్రజాప్రతినిధులు, అధికారులతో భేటీ అవుతారు. 2.20 గంటలకు వానపల్లి గ్రామం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 2.35 గంటలకు రాజమండ్రి ఎయిర్ పోర్ట్‌కి చేరుకుంటారు. మధ్యాహ్నం 2.45కు ప్రత్యేక విమానంలో బయలుదేరి 3.35 గంటలకు తెలంగాణ రాష్ట్రం బేగంపేట ఎయిర్ పోర్ట్‌కి వెళ్లనున్నారు. అక్కడి నుంచి సాయంత్రం 4 గంటలకు జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకుంటారు.

# ఫార్మా కంపెనీపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్

ఏర్పాట్లు చేయలేదని, కనీస ప్రమాణాలు పాటించలేదని సీఎం అన్నారు. ప్రమాద ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తున్నామని, నివేదిక వచ్చాక తీవ్ర చర్యలు తీసుకుంటాం అన్నారు. అసలు ప్రమాదం జరిగినపుడు అక్కడ ఏం జరిగింది, కంపెనీలో లోపాలపై కమిటీ ప్రధానంగా విచారించున్నట్టు తెలుస్తోంది. భద్రతా ప్రమాణాలు పాటించని కంపెనీలకు నోటీసులు పంపుతామని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు పేర్కొన్నారు

# ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసింది

ఇచ్చారు. తాము అండగా ఉంటామని.. ధైర్యంగా ఉండాలని బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధైర్యం చెప్పారు. అవసరమైన వారికి ప్లాస్టిక్ సర్జరీ కూడా చేయిస్తామని అన్నారు. బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అయితే, మెడికవర్ ఆస్పత్రి దగ్గర సీఎం చంద్రబాబు భావోద్వేగం అయ్యారు. ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 17 మంది మృతి, 36 మందికి గాయాలయ్యాయని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 10 మందికి తీవ్రగాయాలు, 26 మందికి స్వల్పగాయాలు అయ్యాయని తెలిపారు. బాధితులందరికీ మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ప్రకటించారు. తీవ్ర గాయాలైనవారికి రూ.50 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు వెల్లడించారు. స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

# స్పోర్ట్స్ లోగోను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

స్పోర్ట్స్ లోగోను సీఎం ఆవిష్కరించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ లోగోను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నూతనంగా రూపొందించింది. కాగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఇప్పటికే ప్రత్యేక కమిటీ ఏర్పడి స్పోర్ట్స్ ముసాయిదాను రూపొందించే పనిలో ఉంది. తెలంగాణ నుండి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి పాల్గొన్నారు

# విశాఖలో పరిశ్రమల మీద నిఘా పెడతాం

'ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చాం. దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించి, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలంతా కలిసి తీర్మానాలు చేయనున్నారని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులను గ్రామాల్లో చేయనున్నామన్నారు. దీనిద్వారా మొత్తం 9 కోట్ల పనిదినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించే బృహత్తర ప్రణాళిక అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన దేశంలో ఎన్నడూ లేనట్లుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేయాల్సిన పనులపై చర్చించేందుకు మొత్తం 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తున్న నేపథ్యంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు గురువారం మంగళగిరిలోని ఆయన ప్రైవేట్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "దేశంలోనే పంచాయతీ వ్యవస్థను మొదలు పెట్టిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి మూడు దశాబ్దాలు దాటింది. రెండో తరం సంస్కరణలతో పంచాయతీల నలుదిశల విప్లవం మన రాష్ట్రం నుంచే ఇప్పుడు మొదలుపెడుతున్నాం. గత మూడు దశాబ్దాలుగా పంచాయతీలకు జాతీయ పండుగల నిర్వహణకు మైనర్ పంచాయతీలకు రూ.100, మేజర్ పంచాయతీలకు రూ.250 ఇస్తూ వచ్చారు. ఇప్పుడు మనం తీసుకొస్తున్న పంచాయతీ సంస్కరణల్లో భాగంగా మైనర్ పంచాయతీలకు రూ.10 వేలు, మేజర్ పంచాయతీలకు రూ.25 వేలు నిధులను పెంచి పంచాయతీలకు అండగా ఉంటామని భరోసాను ఇచ్చాం.

మన గ్రామాన్ని మనమే పరిపాలించుకుందాం

పంచాయతీ సంస్కరణలు కొనసాగింపులో భాగంగా ఈ నెల 23వ తేదీన గ్రామ సభలు నిర్వహిస్తున్నాం. గ్రామసభ అంటే ఏదో తూతూ మంత్రంగా చేయడం కాకుండా పంచాయతీలోని వారంతా కలిసి కూర్చొని గ్రామాభివృద్ధి మీద నిర్ణయాలు తీసుకునేలా నిర్వహిస్తాం. మన గ్రామాలను మనమే పరిపాలించుకుందాం అనేలా వీటి నిర్వహణ ఉంటుంది.

భారతదేశపు మూలాలు, జీవం పల్లెల్లోనే ఉంటుందని మహాత్మా గాంధీ చెప్పారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు సంకల్పంతో, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో రాష్ట్ర పంచాయతీలను స్వయంశక్తి పంచాయతీలుగా సాకారం చేసుకునేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. పంచాయతీలకు ఉండే అధికారాలను గ్రామాల అభివృద్ధికి ఉపయేపడేలా చేసి... పూర్తి స్థాయిలో గ్రామాల ముఖ చిత్రం మార్చుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

గత ప్రభుత్వంలో పంచాయతీలు నిర్వీర్యం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గత ప్రభుత్వంలో 2019–2023 సంవత్సరం వరకు రూ.40,579 కోట్లు నిధులు వచ్చాయి. ఈ పనుల పూర్తిస్థాయి ఫలితాలు మాత్రం క్షేత్ర స్థాయిలో కనిపించడం లేదు. గ్రామీణాభివృద్ధి కోసం ఈ నిధులను సక్రమంగా వాడి ఉంటే దాని ఫలాలు కనిపించేవి. కానీ గత ప్రభుత్వంలో ఈ నిధులను ఇష్టానుసారం ఖర్చు చేశారు. కరోనా సమయంలో ఈ నిధులను ఇష్టానికి వాడుకున్నారు. దీంతో పాటు గత ప్రభుత్వంలో పంచాయతీల ఆదాయం కూడా గణనీయంగా తగ్గిపోయింది. 2014–19 వరకు రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల ఆదాయం రూ.240 కోట్లు ఉంటే, 2019–23 సంవత్సరాల్లో ఆ ఆదాయం గణనీయంగా తగ్గి కేవలం రూ.170 కోట్లే వచ్చింది. క్షేత్రస్థాయిలో పంచాయతీల ఆదాయం తగ్గిపోవడానికి గత ప్రభుత్వ విధానాలే కారణం. కూటమి ప్రభుత్వం పంచాయతీలకు సర్వ స్వతంత్రత తీసుకురావాలనే సంకల్పంతో పని చేస్తోంది. పంచాయతీలు వాటి కాళ్ల మీద అవే నిలబడి స్వయం సమృద్ధి సాధించేలా తయారు చేయాలనే పట్టుదలతో ఉన్నాం. పంచాయతీలకు సంబంధించిన విద్యుత్తును అవే ఉత్పత్తి చేసుకునేలా, వాటి ఆదాయం అవే సంపాదించుకునేలా తయారు చేస్తాం. రాష్ట్రాభివృద్ధిలోనే కాకుండా దేశాభివృద్ధిలోనూ రాష్ట్ర పంచాయతీలు కీలకంగా వ్యవహరించేలా తయారు చేస్తాం.

పంచాయతీల ప్రత్యేకతను గుర్తించి ఆదాయం సృష్టిస్తాం.

రాష్ట్రంలోని గొప్పదనం ఏమిటంటే ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. కళలు, ఆహార పదార్థాల తయారీ, వస్త్రాల తయారీ, ఇతర కళాకృతుల తయారీ వంటి వాటికి మన గ్రామాలు ప్రత్యేకం. విశాఖపట్నం జిల్లాలో ఆనందపురంలో పూలు ప్రసిద్ధి. అరకులో అరకు కాఫీకు ప్రత్యేకత ఉంది. మంగళగిరి చీరలు, సత్యసాయి జిల్లాలో లేపాక్షి, బాపట్లలో వేటపాలెం గ్రామం, కృష్ణాజిల్లాలో చిలకలపూడి, కొండపల్లి హస్త కళలకి ప్రసిద్ధి. ఇలాంటివి అన్ని జిల్లాల్లో ఉన్నాయి. వాటి ప్రత్యేకతలను గ్రామ సభల్లో గుర్తించి, నిర్ణయించి వాటిని ప్రమోట్ చేయాలని భావిస్తున్నాం. తయారు చేసే విశిష్టమైన వస్తువులు, ఆహార పదార్థాలను ఎగుమతులు చేసి సంపద సృష్టించే మార్గాలను అన్వేషిస్తాం. గ్రామసభలకు యువత, మహిళలు విరివిగా పాల్గొవాలి. పంచాయతీల్లో మహిళలు ఎక్కువగా పాల్గొవాలని కోరుకుంటున్నాను.

పంచాయతీల ఆదాయం పెంచేలా సామాజిక అడవుల పెంపకం

పంచాయతీల్లో చాలా భూమి నిరు పయోగంగా ఉంటోంది. దాన్ని క్రమ పద్ధతిలో వినియోగించుకోవాలి. స్వచ్ఛ భారత్ ను మరో మెట్టు ఎక్కించేలా గ్రామ పంచాయతీల్లో ఓ ప్రణాళిక ప్రకారం ఎక్కడా చెత్త లేకుండా క్లీన్, గ్రీన్ గ్రామాలుగా తయారు చేసేలా దృష్టిపెడుతున్నాం. డెన్మార్క్ అనే చిన్నదేశం నుంచి కలపను మన దేశం అధికంగా దిగుమతి చేసుకుంటోంది. రూ.6 వేల కోట్ల విలువైన కలపను ఏటా దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం విదేశీ మారక ద్రవ్యం కేవలం కలప కోసం ఇంత వెచ్చిస్తున్నాం. గ్రామ పంచాయతీలకు సంబంధించి వృథాగా ఉన్న స్థలంలో సామాజిక అడవి విభాగంలో కలపను పెంచాలని భావిస్తున్నాం. దీని ద్వారా పంచాయతీల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. నరేగా పనులను అటవీ శాఖకు అనసంధానం ఉంది. మూగ జీవాలకు నీటి వసతి కల్పించేలా గుంతలను తవ్వడం వంటి వాటికి ఉపయోగిస్తాం. గ్రామాల్లో ఎకో టూరిజం అభివృద్ధి చేసే ఆలోచన చేస్తున్నాం. ముఖ్యంగా గ్రామాలకు వెళ్లి అక్కడున్న ప్రత్యేకతలను తిలకించేలా పర్యాటకులను ప్రోత్సహిస్తాం.

గత ప్రభుత్వంలో సోషల్ ఆడిట్ బలహీనం చేశారు

గత ప్రభుత్వంలో జల్ జీవన్ మిషన్ పనులు, ఉపాధి పనుల్లో చాలా అవకతవకలు జరిగాయి. జల్ జీవన్ మిషన్ పథకం పనులకు పైపు లైన్లు వేసి వదిలేశారు. వాటికి కనెక్షన్ ఇవ్వలేదు. మరోపక్క పైపులైన్ల కోసం తవ్విన పనులు ఉపాధి హామీ పథకంలో చేశారు. అసలు ఏ పనులు దేనికి చేశారో గ్రామ సర్పంచులకు తెలియదు. మస్టర్ బుక్ లో సంతకాలు పెట్టించుకోవడం తప్పితే, సర్పంచులకు ఏ పనులు ఎక్కడ చేశారన్న వివరాలు చెప్పలేదు. దీనిలో బోలెడు అవకతవకలు జరిగాయి. నిధుల దుర్వినియోగం దారుణంగా జరిగింది. గత ప్రభుత్వ హయాంలో పనులను పర్యవేక్షించాల్సిన, నిధుల దుర్వినియోగం అరికట్టాల్సిన సామాజిక తనిఖీ విభాగం సక్రమంగా పని చేయలేదు. సామాజిక తనిఖీ విభాగానికి కూడా పోలీస్ అధికారిని హెడ్ గా పెట్టాలని ఆలోచిస్తున్నాం. దీనిపై అన్ని విధాలా ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. గత ప్రభుత్వంలో సోషల్ ఆడిట్ విభాగం బాధ్యుడిని తప్పించాము. రకరకాల అభియోగాలు వచ్చిన అధికారులను పక్కన పెట్టాం. నిఘా విభాగంపై నిఘా పెట్టాల్సి వచ్చింది. పంచాయతీల్లో సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులు ఉండాలి. దాన్ని ప్రతి పంచాయతీల్లో అందరికీ కనిపించేలా ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉండిపోయిన రూ.2 వేల కోట్ల నిధులను కూటమి ప్రభుత్వంలో విడుదల చేశాం. మెటీరియల్ కంపోనెంట్ గ్రాంట్ ను త్వరలోనే ఇస్తాం.

నీటి పునర్వినియోగంపై దృష్టి

నీటి కోసం గ్రామాల్లో బోర్లు హద్దులు దాటి వేస్తున్నారు. దీనివల్ల ఫ్లోరైడ్ ఎక్కువగా పడుతోంది. భూమి పొరలను దాటి నీటి కోసం లోతులకు వెళు న్న కొద్దీ ఫ్లోరైడ్ వస్తోంది. నీటిని పునర్వినియోగంపై దృష్టి సారించాలి. అప్పుడే భూగర్భ జలాలు పెరుగుతాయి. తక్కువ దూరంలోనే నీళ్లు లభిస్తాయి. ప్రస్తుతం గ్రామాల్లో పల్స్ సర్వే చేస్తున్నాం. పంచాయతీల్లో నీటి పరిస్థితిపై 16 అంశాలతో సర్వే నిర్వహిస్తున్నాం. 22 లక్షల ఇళ్లలో సర్వే పూర్తి అయింది. ఇది రాష్ట్రం మొత్తం మీద పూర్తయితే అన్ని పంచాయతీల్లో ఉన్న వాటర్ సోర్సు మీద ఓ స్పష్టత వస్తుంది. అప్పుడు ఓ ప్రణాళిక ప్రకారం నీటి సమస్యను తీర్చేందుకు ముందుకు వెళ్తాం.

విశాఖలో పరిశ్రమల కాలుష్యం మీద నిఘా పెడతాం

అచ్యుతాపురం ఎసెన్షియా సంస్థలో జరిగిన ప్రమాదం దురదృష్టకరం. వరుసగా పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎసెన్షియా ఫాక్టరీలో రక్షణ చర్యలు చేపట్టడంలో ఆ పరిశ్రమలకు చెందిన ఇద్దరు యజమానుల మధ్య ఉన్న వ్యక్తిగత గొడవలు కూడా ఓ కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. ఫాక్టరీల్లో సేఫ్టీ ఆడిట్ చేయడం మీద దృష్టి పెడతాం. సేఫ్టీ ఆడిట్ అంటే పారిశ్రామికవేత్తలు భయపడే పరిస్థితి ఉంది. అందుకే పారిశ్రామికవేత్తలతో ఒకసారి కూర్చొని మాట్లాడదామని, తీసుకుంటున్న రక్షణ చర్యలు వివరించాలని కోరుతాను. ఇప్పటికే హిందూస్తాన్ షిపింగ్ యార్డు వారితో ఒకసారి మాట్లాడాను. మీరు తీసుకుంటున్న రక్షణ చర్యలు చెప్పాలని కోరితే, వారు బాగానే తీసుకుంటున్నాం అని చెబుతున్నారు కానీ పూర్తి భద్రత ఇవ్వాలనేది ప్రాథమిక బాధ్యత. సేఫ్టీ ఆడిట్ ను కఠినంగా అమలు చేస్తే పారిశ్రామికవేత్తలు భయపడతారని, వారు ముందుకు రారని చెబుతున్నారు. అయితే పరిశ్రమలు కచ్చితంగా అక్కడి పనిచేసే వారికి కనీస రక్షణ పెంచడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. పరిశ్రమల్లో రక్షణ అంశం మీద నేనే ప్రత్యేకంగా దృష్టి పెడతాను. ఈ నెల చివర్లో విశాఖపట్నంలో ప్రత్యేకంగా దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తాను. ముఖ్యంగా విశాఖపట్నంలో రోజురోజుకీ కాలుష్యం పెరుగుతోంది. దీన్ని అరికట్టడంపై దృష్టి పెడతాం. పరిశ్రమల కాలుష్యం మీద నిరంతర నిఘా ఉండేలా, ప్రమాదాలను పూర్తిగా అరికట్టేలా శాశ్వత పరిష్కారం చూడాలి" అన్నారు.

# ఎన్నో ఏళ్లు గడుస్తున్నా ఇంత వరకు టీచర్ పోస్ట్ ఇవ్వలేదు

**భూమని వెంకటేశం**

**అర్హత ఉన్నా టీచర్ పోస్టు ఇవ్వలేదు**

**మంజూరు చేసిన 22 టీచర్ పోస్టుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయాల్సి గిరిజన సంక్షేమ శాఖ ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ వి చిన్న వీరభద్రుడుకు వినతి**



యర్రగొండపాలెం**(అఖండ భూమి)**

అన్ని అర్హతలున్న భూమని వెంకటేశ్ అనే యువకుడికి ఐటిడిఏ అధికారులు టీచర్ పోస్టు మంజూరు చేయలేదని అటవీ హక్కుల చట్టం యర్రగొండపాలెం కమిటీ చైర్మన్ భూమని వెంకటేశం ఆరోపించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ వి చిన్న వీరభద్రుడుకు శనివారం వినతిపత్రం పంపించారు. ఈ సందర్భంగా భూమని వెంకటేశం విలేకర్లతో మాట్లాడుతూ ఐటిడిఏ శ్రీశైలం పరిధిలో 22 టీచర్ పోస్టులు ఉండే మండలాల పరిధిలోని డిఎస్సీ అర్హత గల చెంచులకే ఇవ్వాలని నిబంధన ఉందన్నారు. అయితే దానికి విరుద్ధంగా 22 టీచర్ పోస్టులు కొన్ని ఇతర వర్గాల వారికి, మరికొన్ని మార్కులు ఉన్న మహిళలకు ఇచ్చారని చెప్పారు. వీళ్ల సర్టిఫికెట్లు, త్రి జనరేషన్, ఏ ప్రాంతాలు, ఎవరో తప్పుడు వెరిఫికేషన్ జరిపారని తెలిపారు. దీనికి తోడు భూమని వెంకటేశ్ అనే యువకుడు గతంలో సిఆర్టీగా పని చేస్తుంటే దానిని కూడా తొలగించి కొందరు తమ బంధు వర్గాలకు ఇచ్చినట్లు తెలిపారు. మహిళలకు తొమ్మిది పోస్టులు ఇవ్వాలని నిబంధన ఉన్నా 12 పోస్టులు ఇచ్చారని చెప్పారు. ఇలా ఎవరి ఇష్టానుసారం వారు చేస్తే జీవోలు, లెటర్లు ఎందుకని ఆయన ప్రశ్నించారు. భూమని వెంకటేశకు ఇవ్వాల్సిన పోస్టులో ఇతరులు చాలా మంది ఉన్నారన్నారు. వాళ్లందరి అడ్రస్లు, త్రి జనరేషన్ క్యాస్ట్లో తేల్చాలని చెప్పారు. ఇవన్నీ సక్రమంగా జరిగాయని చెప్పడం అక్రమాలకు తావిస్తుందన్నారు. చెంచులు కానటువంటి వారు చెంచులమని చెప్పుకుంటూ సామాన్యులైన నిరుద్యోగులను అగణదొక్కేసి ఆఫీసులో పెత్తనాలు చెలాయిస్తున్నారని ఆరోపించారు. ఒకే ప్రాంతానికి నాలుగు సార్లు ఐటిడిఏ మొదలు టీచర్ పోస్టులు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీళ్లంతా పిల్లలకు సరైన విద్యా బోధన చేయక అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో 22 పోస్టుల్లో ఉన్న వారి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించి అర్హత ఉన్న నిజమైన చెంచులకు టీచర్ పోస్టు మంజూరు చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు.

# క్షయ వ్యాధి (టిబి) ని నిర్మూలించాలి".

ఎస్ రాయవరం**(అఖండ భూమి)**




మండలంలో పెనుగోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కొత్రంప్రోలు గ్రామంలో వైద్యధికారులు డాక్టర్ రాజేశ్వరి , డాక్టర్ రామ్ నాయక్ ఆదేశాలు మేరకు హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ మరియు టీబి సూపర్వైజర్ అభిలాష్ ఆధ్వర్యంలో టిబి ఎవర్నెస్ మెడికల్ క్యాంపు మరియు స్ఫుటం కలెక్షన్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆరోగ్య పర్యవేక్షకులు షేక్ అమీర్ షాజిద్ మాట్లాడుతూ వారం పైబడి దగ్గు, దగ్గుతో పాటు కఫం, రక్తపు జీరలు పడటం, ఆవేశం ,ఎగ ఊపిరి, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, సాయంత్రం అయ్యేటప్పటికి జ్వరం రావడం, ఇటువంటి లక్షణాలు ఎవరికైనా ఉంటే కనుక వెంటనే ఉమ్ము తనిఖీ పరీక్ష చేయించుకోవాలి అని ప్రజలందరికీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టీబి-ల్యాబ్ సూపర్వైజర్ రాధిక , హెల్త్ వెల్నెస్ సెంటర్-ఆరోగ్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి - షేక్ ఆశ, హెల్త్ సెక్రటరీ-లక్ష్మి, ఆశ కార్యకర్తలు శ్రీలక్ష్మి, సత్యవేణి, గ్రామ పౌరులు పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

## మండల అధ్యక్షులు గూడెం లక్ష్మణ్



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఆర్ జి ఆర్ మెడికల్ కళాశాలలో ట్రైనీ డ్రాక్టర్ పై జరిగిన అత్యాచార సంఘటనపై మండల కేంద్రమైన కొయ్యూరులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు గూడెం లక్ష్మణ్ మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవకై అంకితమిచ్చే డాక్టర్లత్వంగా మానవత్వం లేని మనుషులు అత్యాచారాలకు పాల్పడడం దుర్మార్గమని ఆయన అన్నారు అలాంటి సంఘటనలకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ చైర్మన్ సాగిన బుచ్చిబాబు స్కూల్ కమిటీ చైర్మన్ పీటా సుధీర్ బాబు మహిళా అధ్యక్షురాలు ఎస్ భవన సాయి జయంతి మత్తూరి శ్రీను రాజేంద్రపురం గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు

# పాడేరు ఆర్డబ్ల్యూఎస్ తిష్ట వేసిన అధికారులను బదిలీ చేయాలి

## ఏపీగిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**




జిల్లా కేంద్రమైన పాడేరు ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో 9 సంవత్సరాలుగా తిష్ట వేసిన సీనియర్ అధికారులను తక్షణమే బదిలీలు చేయాలని , లేకుంటే భారీ ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ. గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ అల్లూరి జిల్లా పాడేరు నడిబొడ్డున ఉన్న ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో గత 9 సంవత్సరాల నుంచి తిష్ట వేసి ,వేరే ప్రాంతాలు కు బదిలీలు అవ్వకుండా పాడేరు డివిజన్లోనే ఎక్కడో ఒక దగ్గర ట్రాన్ఫర్ ఆర్డర్ వేయించుకొని మళ్లీ తాను పనిచేస్తున్న కార్యాలయంలోనే డిప్యూటేషన్ పై రావడానికి, వేరే ప్రాంతం వారు ఇక్కడికి బదిలీ పై ఎవరిని రానివ్వకుండా., ఇక్కడ ఎవరు రావటం లేదంటూ, ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారంటే దీంట్లో రహస్యం ఏంటో పై అధికారులు దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు వేరే ప్రాంతాల నుంచి పాడేరు ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో బదిలీ మీద వస్తున్న అధికారులకు భయభ్రాంతులకు గురిచేసి, ఈ ప్రాంతానికి రానివ్వకుండా అడ్డుకొని, ఈ ప్రాంతం మనసులు మంచివారు కాదు , మీరు ఒక్క క్షణం కూడా డ్యూటీ చేయలేరు అంటూ వారికి భయభ్రాంతులకు గురిచేసి అధికారులతో పైరవీలు చేస్తూ వాళ్లకు రానివ్వకుండా, వీళ్ళ ఇక్కడ తన సొంత జాగిరిలా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై అనేకమార్లు అవినీతి ఆరోపణలు వచ్చిన , ఉన్నత స్థాయి అధికారులు వీటిపై స్పందించకపోవడం గమనార్హం. అదేవిధంగా జి మాడుగుల ,జీకే విధి, కొయ్యూరు మండలాల్లో. ఏళ్ల తరబడిగా పాతుకుపోయిన వీరికి కనీసం స్థానచలనం చేసే పరిస్థితి లేదు అంటే మనం అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు

గతంలో నీటి పథకాల నిర్వాహకుల టెండర్ లో నిబంధనల ప్రకారం (మైనస్ 26) టెండర్ కి వెళ్లిన కాంట్రాక్ట్ కి, టెండర్ అవకాశం ఇవ్వాలి కానీ, ఉన్నతాధికారికి బినామీగా ఉన్న (మైనస్ 1) వెళ్లిన కాంట్రాక్టర్ కి టెండర్ దక్కిందన్నారు . ప్రభుత్వ ఖజానాకి గండి పడిన పర్వాలేదన్న పద్ధతులు ఇక్కడ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై పత్రికల్లో వరస కథనాలు వచ్చిన వాటిపై ఎవరు స్పందించకపోవడం ఎంత విచిత్రము అర్థమవుతుందని తెలిపారు. 9 సంవత్సరాలుగా ఆర్డబ్ల్యూఎస్ ఆఫీసులో తిష్ట వేసి తమకు అనుకూలమైన బినామీ కాంట్రాక్టర్లకు పెట్టుకొని చాప కింద నిరుల బయట ప్రపంచానికి తెలియనివ్వకుండా ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా వ్యవహరిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ అధికారులను తక్షణమే వేరే ప్రాంతాలకు బదిలీలు చేయాలని, ఈ సందర్భంగా రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చంటిబాబు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లంపూడి హెల్త్ సెంటర్ కు దారేది?

## ఆవరాణంతా తుప్పలూ డొంకలే!

## భయకంపితులను చేస్తున్న విష సర్పాలు

## పట్టించుకోని పాలకులు




వేపాడ **(అఖండ భూమి)**

లక్షలాది రూపాయల వ్యయంతో అవసరమైన భవనాలను అందంగా నిర్మిస్తారు. అందులో ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు సిబ్బందిని నియమిస్తారు. మా ప్రభుత్వం హయాంలో ప్రజల కోసం తామే నిర్మించామని గొప్పగా చాటింపు వేస్తారు. కానీ ఇతర మౌలిక వసతులు కల్పించడంలో మాత్రం పూర్తిగా విఫలం అవుతారు. నేటి తరం నాయకుల పనితీరుకు ఇది పూర్తిగా అద్దం పడుతుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని వల్లంపూడి గ్రామంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో గ్రామ ప్రజల ఆరోగ్య సౌకర్యార్థం భారత నిర్మాణ సేవా కేంద్రం పేరిట డాక్టరు వైఎస్ఆర్ విలేజి హెల్త్ సెంటర్ భవనాన్ని నిర్మించారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు సిబ్బందిని నియమించారు. కానీ రోగులు సిబ్బంది ఆస్పత్రి లోపలకు రావడానికి పోవడానికి సరైన దారిలేదు. ఆస్పత్రి ఎదర భాగమంతా తుప్పలు డొంకలతో నిండిపోయి ఉండడంతో అక్కడ విష సర్పాలు చేరి రోగులను సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. సరైన దారి లేక తుప్పలు డొంకలు తెగబలిసి పోయి విష సర్పాలకు నిలయమై పోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆస్పత్రి ఆవరణలో నిరంతరం రోగులు సిబ్బంది రాకపోకలకు వీలుగా ఆవరణ లోని తుప్పలు డొంకలు తొలగించి ఇటు రోగులకు అటు వైద్య సిబ్బందికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మహిళలకు ఆరోగ్యంపై శిక్షణా కార్యక్రమం

## వాసన్ సంస్థ ఏడి డాక్టర్ సన్నీ,



వేపాడ**(అఖండ భూమి)**

మండలంలోని కొండగంగుబూడి పంచాయతీలో గల బంగారయ్యపేట గ్రామంలో సభల ప్రాజెక్టు ఆధ్వర్యంలో వాసన్ సంస్థ ఏడి సన్నీ ఎస్.హెచ్.జి మహిళలకు ఆరోగ్యం,పోషకాహారం పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసన్ సంస్థ ఏడి డాక్టర్ సన్నీ హాజరయ్యారు.ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్ మాస్టర్ సరోజినీ మహిళలకు శిక్షణ అందించారు.కుటుంబంలో అందరికీ ఆహారం అందించే బాధ్యత మహిళలదే కాబట్టి పూర్తిగా పోషకాహారం అందించినట్లయితే ఆ కుటుంబంలో పిల్లలు,పెద్దలు,ప్రజలు ఆరోగ్యం గా ఉంటారన్నారు. పోషకాహారం అందించాలంటే ముందుగా ఆ మహిళకి పోషకాహారం పై అవగాహన కలిగి ఉండాలన్నారు.రోజూ తినే ఆహారంలో చిరుధాన్యాలు పప్పు దినుసులు,పండ్లు, పాలు,గుడ్లు తీసుకుంటే శరీరానికి పలు రకాల పోషకాలు అందుతాయన్నారు. తద్వారా మహిళలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ప్రతి మనిషి ఏడు రకాల పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను ఆహారంలో తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ పెరటిలో ఆకుకూరలు, కూరగాయలు,దుంపజాతి, తీగజాతి,మొక్కలను పెరటిలో పెంచడం వలన ఇంటి వద్ద పెరటిలో పౌష్టికాహారం దొరుకుతుందని డాక్టర్ సన్నీ మహిళలకు తెలియజేశారు. అనంతరం గ్రామంలో ప్రతి కుటుంబానికి 18 రకాల విత్తనాలు కలిగిన కిచెన్ గార్డెన్ కిట్ ను పంపిణీ చేశారు. అదే విధంగా రీజనల్ టీం ఆర్టీవో ప్రకాష్, స్టేట్ ఆఫీస్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ దిబోతం,మండలంలో రైతులు సాగు చేస్తున్న పకృతి వ్యవసాయ క్షేత్రాలను విసిట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా భాగంగా కాంపాక్ట్ బ్లాక్స్ పరిశీలన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం రీజనల్ కోఆర్డినేటర్ వెంకట్రావు,సబల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రావణి, క్లస్టర్ కోఆర్డినేటర్ స్వామి,రైతు సాధికార సంస్థ సభ్యులు ఎన్ఎఫ్ఏ వరప్రసాద్, ఎంటిఎల్ వసంత,ఎంటి ఈశ్వర్,అంగన్వాడి కార్యకర్తలు, రైతు సాధికార సంస్థ యూనిట్ క్యాడర్స్ సిఎస్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ పుస్తకాల అందజేత.

ఆలమూరు(అఖండ భూమి)

ఆలమూరు మండలం సంధిపూడి మండల ప్రజాపరిషత్ పాఠశాలలో గ్రామ సర్పంచ్ తోట భవానివెంకటేశ్వర్లు గురువారం విద్యార్థులకు నవోదయ పుస్తకాలను ఉచితంగా అందించారు. నవోదయ పరీక్షకు సిద్ధమవుతున్న 20 మంది విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ ను అందించారు. ఈ కార్యక్రమంలో దొడ్డా సుబ్బారావు, తోరాటి ఆంజనేయులు, హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# టీబీ నివారణకు బీసీజ్ అడల్ట్ వ్యాక్సినేషన్ వేయించుకోవాలి

## సిహెచ్ఓ అశ్విని ఆదిలక్ష్మి



కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)

టీవీ నివారణకు ప్రతి ఒక్కరూ బీసీజ్ అడల్ట్ వ్యాక్సినేషన్ వేయించుకోవాలని శరభన్నపాలెం సచివాలయ సిహెచ్ఓ అశ్విని ఆదిలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ టీబీ నివారణతో పాటు వివిధ రకాల వ్యాధులు దరిచేరకుండా బీసీజ్ వ్యాక్సినేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు ముఖ్యంగా 60 సంవత్సరాలు దాటిన వారు స్మోకింగ్ చేసే వ్యక్తులు షుగర్, ఫాస్ట్ టీబీ కాంటాక్ట్స్ ఉన్న ప్రతి ఒక్కరు ఈ వ్యాక్సినేషన్ చేయించుకోవాలన్నారు దానిలో భాగంగానే గురువారం శరభన్నపాలెం సచివాలయ పరిధిలో అనేకమందికి వ్యాక్సినేషన్ వేయడం జరిగిందని ఈ సందర్భంగా అశ్విని ఆదిలక్ష్మి తెలియజేశారు. ముందుగా గ్రామ ప్రథమ పౌరుడైన కిముడి సత్యనారాయణ కు బీసీ అడల్ట్ వ్యాక్సినేషన్ వేయడం జరిగిందని ఆమె తెలిపారు

# జాకేరు విత్యుత్ సబ్ స్టేషన్ పరిదిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

## ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు.

వేపాడ (అఖండ భూమి)



మండలంలోనిజాకేరు విద్యుత్ ఉపకేంద్రంలో ఆతవ పీడర్ 11కే.వి మరమ్మత్తుల నిర్వహణలో భాగంగా శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ.సురేష్ బాబు తెలిపారు.ఈ విషయాన్ని ఆతవ ఫీడర్ పరిధిలోగల అరిగిపాలెం,సోంపురం, జగ్గయ్యపేట,గుడివాడ, కొత్త సింగరాయి,సింగరాయి,ఆతవ, ఆకుల సీతంపేట,ఏఎన్ఆర్ సైట్,తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## మండల విద్యాశాఖ అధికారి జగదీశ్వరరావు

వేపాడ (అఖండ భూమి)



మండలంలోని బానాది ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి1జగదేశ్వరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రార్థన రాగయుక్తంగా లయబద్ధంగాను అలాగే ప్రతిజ్ఞ దేశభక్తి,స్నేహభావంతో కలిగి ఉండాలన్నారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశీలించి టాయిలెట్లను ప్రతిరోజు నాలుగు సార్లు శుభ్రపరిచి హైజనిక్ గా ఉంచాలన్నారు. అలాగేచక్కని టిఎల్ఎం తో మంచి గోడ పత్రికలతో పాఠశాల నిర్వాహక సంబంధించిన టైం టేబుల్ తో ఆకర్షనీయంగా ఉండాలన్నారు. అలాగే లెసన్ ప్లాన్ తో విద్యార్థులకు చక్కని టి ఎల్ ఎం తో పాఠాలు బోధించాలన్నారు. అలాగే 4 వ తరగతి విద్యార్థుల ఇంగ్లీష్, చతుర్విధ ప్రక్రియలను అలాగే ఒకటి రెండు తరగతులకు అంకెలుసరళ పదాలు, ఇంగ్లీష్ అక్షరాల వర్క్ బుక్ లను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జి మాడుగుల ఎంపీపీగా కళ్యాణి.



జి మాడుగుల (అఖండ భూమి)

జి మాడుగుల మండల పరిషత్ అధ్యక్షురాలుగా వంతల కళ్యాణిని నియమిస్తూ గురువారం ఉమ్మడి విశాఖ జిల్లా సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమెకు ఉత్తర్వులు అందాయి గత ఎంపిపి తన పదవికి రాజీనామా చేయడంతో వైస్ ఎంపీపీగా ఉన్న కళ్యాణి ను ఎంపీపీ బాధితులను తాత్కాలికంగా అప్పగిస్తూ ఉత్తర్వులు వచ్చాయని తిరిగి ఎంపీపీ ఎన్నికలు జరిగే వరకు కళ్యాణి ఎంపీపీ గా వ్యవహరిస్తారని మండల పరిషత్ అధికారులు తెలిపారు. ఎంపీపీ కళ్యాణి బుధవారం బాధ్యత స్వీకరించినట్లు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వంతల కొండలరావు, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్ చిట్టిబాబు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కూడా సురేష్,లొంబోరి అప్పలరాజు, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం , జి.శాంతకుమారి,పి .భీంబాబు, వి. క్రిష్ణమూర్తి నాయుడు,గెమ్మెలి కొండబాబు, వంజరి చిరంజీవి నాయుడు, ఎల్.రామకృష్ణ ,వి.మత్య కొండమ్మ,ఆర్.కొండబాబు,ఎం. చిన్నారావు, టి. వెంకటరమణ,రామానందం పాల్గొన్నారు.

# బొక్క ఆనంద్ ఆధ్వర్యంలో కొణిదెల మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

యర్రగొండపాలెం (అఖండ భూమి)

సినీ పరిశ్రమ దిగ్గజ హీరో సినీ ఇండస్ట్రీలో ఉర్రూతలూగించిన మెగాస్టార్ కొణిదల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు యర్రగొండపాలెం పట్టణంలోని మాచర్ల రోడ్ లోని ఆనంద్ షాప్ దగ్గర మాజీ జనసేన త్రిపురాంతకం మండల అధ్యక్షుడు బొక్క ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మిత్రులందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆనంద మాట్లాడుతూ సినీ ఇండస్ట్రీలో ఎన్నో సినిమాలతో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్నారని ముందు ముందు మరెన్నో సినిమాలు తీసి ప్రజలను అభిమానుల్ని తెలుగు ప్రేక్షకులను అలరించాలని ఆకాంక్షించారు.నా అభిమాన హీరో కొణిదెల చిరంజీవి ఆయన సినిమాలు చూస్తే నాకెంతో సంతోషంగా ఉంటుందని తెలిపారు. చిరంజీవి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన మనస్ఫూర్తిగా తెలియజేశారు. ఆయనకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జాన్,కెరీ, దాసు, శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను పెంచండి కాలుష్యం తగ్గించండి దూళిపూడి బాబి.



తాళ్ళరేవు (అఖండ భూమి)

తాళ్ళరేవు మండలం పి.మల్లవరం పంచాయతీ యన్.ఆర్. జి.యస్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్లాంట్ ఫర్ మధర్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ(బాబి), గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పంపన రామకృష్ణ,తెలుగుదేశం గ్రామకమిటీ అధ్యక్షుడు గుత్తుల వెంకటరమణ, దున్నా గౌతం, స్కూల్ కమిటీ చైర్మన్ నేతల నాగార్జున, సచివాలయం కార్యదర్శి పితాని శ్రీరాం,ఏపిఓ టి.తేజస్విని, ఫీల్డ్ అసిస్టెంట్ మోకన మణి, మేట్ లు స్వామి, తాతాజీ, అచ్చియ్య, అంబటి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా రైతులకు అవసరమైన పనులు గుర్తించి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సుంకరపాలెం బైపాస్ చిరు వ్యాపారస్తులు ఘనంగా పుట్టినరోజు వేడుకలు





యానం/తాళ్ళరేవు(అఖండ భూమి)

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను అభిమానులు సుంకరపాలెం బైపాస్ 216 హైవే నాలుగు రోడ్ల కూడలిలో ఘనంగా జరుపుకున్నారు హైవే వేదికగా జరిగిన వేడుకలకు పెద్దఎత్తున మెగా అభిమానులు హాజరై సందడి చేశారు చిరు వ్యాపారస్తులు అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.ఈ వేడుకలకు చిరు వ్యాపారస్తులు చిరంజీవిపై ఉన్న అభిమానాన్నిగుర్తుచేసుకున్నారు.ఎంతోమంది పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు చిరంజీవి ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారని పేద ప్రజలకు బ్లడ్ బ్యాంకులు నిర్మించి వాటి ద్వారా అత్యవసర సమయాలలో ప్రాణాలు కోల్పోకుండా కాపాడిన గొప్ప వ్యక్తిని ఈ సందర్భంగా చిరు వ్యాపారస్తులు కొనియాడారు.ఆగస్టు 22 వచ్చిదంటే మెగా అభిమానులకు నిజమైన పండుగ వచ్చినట్లు ఉంటుందని సామాన్యులెవరైనా సరే జీవితంలో ఎదగవచ్చు, పోరాడి గెలువచ్చు అనేది నిరూపించిన మెగాస్టార్ కోట్లాది మంది అభిమానులకు స్ఫూర్తిగా నిలిచారనన్నారు. అయితే ఎన్ని కోట్ల మంది అభిమానులున్నా,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా గెలిచి నిజమైన అభిమానాన్ని పవన్ కల్యాణ్ చాటుకున్నారని సుంకరపాలెం బైపాస్ వ్యాపారస్తులు తదితరులు గుర్తుచేశారు.


# బొక్క ఆనంద్ ఆధ్వర్యంలో కొణిదెల మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు





యర్రగొండపాలెం (అఖండ భూమి)

సినీ పరిశ్రమ దిగ్గజ హీరో సినీ ఇండస్ట్రీలో ఉర్రూతలూగించిన మెగాస్టార్ కొణిదల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు యర్రగొండపాలెం పట్టణంలోని మాచర్ల రోడ్ లోని ఆనంద్ షాప్ దగ్గర మాజీ జనసేన త్రిపురాంతకం మండల అధ్యక్షుడు బొక్క ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మిత్రులందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆనంద మాట్లాడుతూ సినీ ఇండస్ట్రీలో ఎన్నో సినిమాలతో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్నారని ముందు ముందు మరెన్నో సినిమాలు తీసి ప్రజలను అభిమానుల్ని తెలుగు ప్రేక్షకులను అలరించాలని ఆకాంక్షించారు.నా అభిమాన హీరో కొణిదెల చిరంజీవి ఆయన సినిమాలు చూస్తే నాకెంతో సంతోషంగా ఉంటుందని తెలిపారు. చిరంజీవి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన మనస్ఫూర్తిగా తెలియజేశారు. ఆయనకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జాన్,కెరీ, దాసు, శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.


# తుఫాను అయినా మానవ తప్పిద ప్రమాదం అయినా.. ఏ మాత్రం అలక్ష్యం చెయ్యని



## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అనకాపల్లి జిల్లా: (అఖండ భూమి)

ప్రమాదం చెప్పి రాదు. కానీ వెంటనే వాటి మీద డిజాస్టర్ రికవరీ చర్యలు చేపట్టడంలో యావత్తు యంత్రాగాన్ని పరుగులు పెట్టిస్తాడు. స్వయంగా పర్యవేక్షించడమే కాకుండా నేరుగా అక్కడికి వెళతాడు. కాబట్టే వెంట వెంటనే సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికిన మొదలై ప్రాణాలు నిలబెట్టడం నుండి సరైన వైద్యం అందడం వరకు అడుగడుగునా అప్రమత్తంగా వ్యవహరిస్తుంది యావత్తు యంత్రాంగం.

తుఫాను అయినా మానవ తప్పిద ప్రమాదం అయినా.. ఏ మాత్రం అలక్ష్యం చెయ్యని మానవత్వం. దశాబ్దాలుగా అదే ఆయన అలవాటు. ఆయన ఏ విషయంలోనూ అశ్రద్ధ చేయడు కాబట్టే.. పార్టీలు, సంఘాలు ఎవరు అక్కడికి వచ్చినా.. అంక్షలు గట్రా పెట్టరు. వేలెత్తి చూపేలా చెయ్యరు. ఎవరూ అడగక ముందే ఆయన నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తారు. నేరుగా వాస్తవాలు తెలుసుకొని, బాధితుల మాటలు విని, వారికి ధైర్యమై నిలబడతారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

# సార్డ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ ప్రోగ్రాం

యర్రగొండపాలెం **(అఖండ భూమి)**

సార్డ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం మండలంలోని వాదంపల్లె. గంగుపల్లి గ్రామంలో ఎంపీపీ స్కూల్ లో హెడ్మాస్టర్ వై. రామకోటేశ్వరరావు అధ్యక్షతన మరియు స్టాఫ్ తో కలిసి స్కూల్ ఎన్రోల్మెంట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చదువు యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది.పిల్లలకు ప్రభుత్వ విద్య ఉచిత విద్య, పిల్లలు బడికి పెద్దలు పనికి , బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి, అందరు చదవాలి అందరు ఎదగాలి, అన్ని స్లోగన్స్ పలికిస్తూ వీధి వీధి కి ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యంగా బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని మరియు పిల్లలని పనికి తీసుకు వెళ్లకూడదని, అలా పనికి తీసుకు వెళ్ళడం వలన పిల్లల భవిష్యత్ ఇబ్బందుల్లో పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో హెచ్ఎం వై రామ కోటేశ్వరరావు . వి ఎస్ రామాంజనేయులు. ఆర్ వి సుబ్బారావు. మస్తాన్వలి. కాలేశు వలి. శివశంకర్ రెడ్డి. నారాయణ రెడ్డి. సార్డ్స్ బాల ప్రకాశం ప్రాజెక్టు ఎం ఈ ఆఫీసర్ శశి. యమ్ము సుధాకర్. విద్యార్థిని విద్యార్థులు మరియు ప్రజలు అందరు కలసి కట్టుగా పాల్గొని ఈ ప్రోగ్రాం ని విజయవంతం చేయడం జరిగింది




# ఉపాధి హామీ పథకం వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డి.కనకరాజు



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గ్రామ సభల్లో ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేస్తూ తీర్మానాలు చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ధన్యంరాజు కనకరాజు ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ రైతులు ప్రస్తుతం పండించే పంటలకు పెట్టుబడులు అధికమై వ్యవసాయాన్ని మానేసే పరిస్థితులు దాపరించడంతో తిరిగి వ్యవసాయ రంగం పుంజుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోవాలని ఆయన అన్నారు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులను వ్యవసాయ పనులకు కూడా అనుసంధానం చేసినట్లయితే వ్యవసాయ రైతులకు పెట్టుబడులు తగ్గి రైతులు వ్యవసాయంపై మొగ్గు చూపే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు ముఖ్యంగా కొయ్యూరు మండలంలో గిరిజన రైతాంగానికి జీవనాధారమైన జీడి మామిడి తోటలో ఇంకుడు గుంతలు , వంటి పనులకు మాత్రమే అవకాశాలు కల్పిస్తున్నారు కానీ ప్రతి సంవత్సరం జీడి మామిడి తోటలో వ్యవసాయ రైతులు తుప్పలను తొలగించేందుకు వేలాది రూపాయలు ఖర్చులు చేయడం వల్ల అధిక భారం అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అయినా అన్నారు జీడి మామిడి తోటలోఇంకుడు గుంతలతో పాటు తుప్పలు తొలగించడం తోటలను శుభ్రం చేయడం వంటి పనులను కూడా అనుసంధానం చేసినట్లయితే రైతులకు ఎంతో లాభదాయంగా ఉండటమే కాకుండా ఆర్థికంగా పుంజుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మండలంలో రైతాంగానికి అధిక శాతం జీడి మామిడి తోటలు కొండపోడు భూములు లోనే అధిక శాతం ఉ న్నాయి. అలాగే ఆర్థికంగా కూడా గిరిజనులు వెనుకబడి ఉండడంతో ఈ జీడి మామిడి తోటలకు ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని పనులకు సంబంధించి అనుసంధానం చేసినట్లయితే ఎంతో ఉ పయోగకరంగా ఉంటాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు నేటి నుండి జరిగే గ్రామసభల్లో జీడి మామిడి తోటలో పనులు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ తీర్మానాలు చేయాలని అధికారులను ఈ సందర్భంగా కనకరాజు కోరారు

# సంఘటన స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి.....

అనకాపల్లి **(అఖండ భూమి)**

అఖండ భూమి అచ్యుతాపురం ఎషెన్షియా ఫార్మా కంపెనీ ప్రొడక్షన్ బ్లాక్ లో బుధవారం జరిగిన ప్రమాద ఘటనను పరిశీలించేందుకు అనకాపల్లి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం మధ్యాహ్నం 02.34గం లకు హెలికాప్టర్ ద్వారా ఎషెన్షియా ఫార్మా కంపెనీకి చేరుకున్న సీఎం. చంద్రబాబు ప్రమాద ఘటన జరిగిన బ్లాకులను సందర్శించి, పరిస్థితిని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్న సీఎం

ఘటన జరిగిన ప్రదేశాలను మ్యాప్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, ఎషెన్షియా ఫార్మా కంపెనీ ప్రతినిధులు.

ఘటన ప్రాంతం సందర్శన అనంతరం ఫార్మా కంపెనీ ప్రమాదంపై రాష్ట్ర మంత్రులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం పాత్రికేయుల సమావేశం అనంతరం సాయంత్రం 05.25గం.లకు ఫార్మా కంపెనీ నుంచి హెలికాప్టర్ లో ఎయిర్ పోర్టుకు బయలుదేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఘటన పర్యటనలో సీఎంతో పాటు హాజరైన రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర కార్మిక, కర్మాగారాల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి ఎమ్ రమేష్, శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయకుమార్, బండారు సత్యనారాయణ, మాజీ ఎంఎల్సీ పివిఎన్ మాధవ్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, ఎస్పీ దీపిక పాటిల్, విశాఖపట్నం సెజ్ డెవలప్మెంట్ కమిషనర్ ఎం.శ్రీనివాసరావు, జెఎన్పిసిఎంఎ సెక్రటరీ జె. సుబ్బారావు, ఎషెన్షియా ఫార్మా కంపెనీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు







# అమలాపురంలో కమిటీ కుర్రోళ్ళు..... ప్రత్యేక ఆకర్షణగా నిహారిక.

అమలాపురం **(అఖండ భూమి)**

కమిటీ కుర్రోళ్ళు చిత్ర యూనిట్.విజయయాత్రలో భాగంగా శ్రీ లలితా థియేటర్ వద్ద పదకొండు మంది హీరోలతో చిత్ర నిర్మాత నిహారిక సందడి చేశారు.థియేటర్ యాజమాన్య సంస్థ బాణా సంచాలతో థియేటర్ ప్రాంగణం మారు మోగించారు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా నల్లా చిట్టి, ఏడిద శ్రీను, గుమ్మళ్లసురేష్,నాయుడు

భారీ కేక్ నిహారిక చేతుల మీదగా కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ యదు వంశీ,సహ నిర్మాత రమేష్, సాయి భార్గవ్,లోకల్ నటులు వేములూరి రాజశేఖర్, మూర్తి దడాల,హరి గోలకోటి,నామన దుర్గారావు,శ్రీనివాస్ అయినాల,మోహన్,అడ్డగాళ్ల సాయి చిన్నప్పటి హీరోల పాత్రల పిల్లలందరూ విజయ యాత్రలో పాల్గొన్నారు.



కమిటీ కుర్రోళ్ళ చలనచిత్రం విజయోత్సవం సందర్భంగా చిత్ర యూనిట్ అమలాపురం పట్నంలోని శ్రీ లలిత థియేటర్ వద్ద గురువారం సందడి చేశారు.చిత్ర నటీనటులకు. దర్శక.యాజమాన్యం తరపున మేనేజర్ కే.త్రినాథ్ పూల బొకేలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత కొణిదెల నిహారిక థియేటర్లోని ప్రేక్షకులతో మాట్లాడుతూ మీకు సినిమా నచ్చిందా నచ్చలేదా అంటూ నవ్వుతూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో థియేటర్ యజమాని తోట రాము.సిని రిప్రజెంటివ్స్ పి.ముని,వి. శ్రీనివాస్,ఆకుల హరి,ఎమ్ మామాజీ, మంచాల వెంకన్న, మేడిది రమేష్ బాబు.తదితరు లు పాల్గొన్నారు.

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సుందరపు విజయ్ కుమార్.....

ఎలమంచిలి:**(అఖండ భూమి)**



అచ్చుతాపురం ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ఘోర ప్రమాదం జరిగింది అని తెలిసిన వెంటనే ప్రమాద ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించిన యలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సోదరుడు సుందరపు వెంకట సతీష్ మరియు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్. సంఘటన స్థలాన్ని పరిశీలించారు

ఎసెన్షియా అడ్వాన్స్ సైన్స్ ప్రై. లిమిటెడ్ పేరిట కొనసాగుతున్న ఈ రసాయనిక కర్మాగారానికి ఇద్దరు యజమానులు ఉన్నారు. ఈ యజమానులు ఇద్దరి మధ్యన విబేధాలు కొనసాగుతున్నట్టు అధికారులు తెలియచేశారు. రియాక్టర్ పేలి ఈ ప్రమాదం సంభవించిందని బయటకి ప్రచారం జరుగుతున్నా సాల్వెంట్ ఆయిల్ ను ఒక అంతస్తు నుంచి మరొక అంతస్తుకు పంప్ చేసే క్రమంలో లీకై మంటలు చెలరేగాయని అనంతరం పెద్ద పేలుడుతో ప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు.

# నీహారిక కి అండగా నిలిచిన ఆల్వేస్ హెల్ప్ ఫర్ అదర్స్ ఫౌండేషన్

కశింకోట **(అఖండ భూమి)**



మండలంలో కన్నురూపాలెం గ్రామానికి చెందిన నిహారిక అనే పాపకి గత ఆరు నెలల క్రితం పాము కుట్టి కాలు మొత్తం ఇన్ఫెక్షన్ అయ్యి చర్మం పాడైపోవడం జరిగింది. ఈ క్రమంలో పావ కాలు ఆపరేషన్ చేయడానికి సుమారు నాలుగు లక్షల రూపాయలు అవసరమని డాక్టర్లు చెప్పగా వాళ్ళగ్ తల్లిదండ్రుల ఆర్థిక స్థోమత సరిపోకపోవడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో స్వచ్ఛంద సంస్థలను ఆశ్రయించగా ఆల్వేస్ హెల్ప్ ఫర్ అదర్స్ ఫౌండేషన్ సభ్యులు అక్కడికి చేరుకొని తన పరిస్థితి చూసి చలించి సంస్థ అధ్యక్షులు, కిషోర్ , తేజ. పవన్. ప్రదీప్ .ఆధ్వర్యంలో సంస్థ సభ్యులందరి సహకారంతో 12,750/- రూపాయలను సేకరించి సంస్థ సభ్యులు తేజ.కిరణ్ ఆర్మీ, అరుణ, ప్రసాద్. అందరి ఆధ్వర్యంలో నిహారిక తల్లిదండ్రులకి అందజేయడం జరిగింది.

# "హెచ్.ఐ.వి .గురించి ప్రజలకు అవగాహన "

ఎలమంచిలి **(అఖండ భూమి)**



మండలంలో పులపర్తి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలోగురువారం జరిగిన మీకు తెలుసా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింక్ వర్క్ ర్ స్కీమ్ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు మాట్లాడుతూ హెచ్.ఐ.వి.మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించెందుకు 2 నెలల పాటు నాకో నేత్రత్వం లో" మీకు తెలుసా"

జిల్లా స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐ ఇ సి క్యాంపెయిన్

కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది.జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా జనాభాలో హెచ్ ఐవి మరియు సుఖవ్యాధులు(ఎస్టీ .ఐ.ల గురించి పరిజ్ఞానం, అవగాహన మరియు హెచ్.ఐ.వి. ఉ న్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్.ఐ.వి.పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలానేకో ఆదేశాలకనుగుణంగా హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో యలమంచిలి మండలంలో పులపర్తి గ్రామాల లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హైస్కూల్ ప్రిన్సిపాల్ కె.శ్రీరామమూర్తి , హై స్కూల్ సిబ్బంది హెల్త్ స్టాఫ్ డాక్టర్ యం. శిరిష ఆశ వర్కర్స్ లింక్ వర్కర్స్ యస్.భవని షేక్.నసీమా మెదలగు వారు పాల్గొనడం జరిగింది.

# వ్యక్తి మృతి కేసు నమోదు చేసిన ఎస్ఐ రాజేందర్..




కరకగూడెం,**(అఖండ భూమి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం వెూతే గ్రామానికి చెందిన మంద సారయ్య (50) అనే వ్యక్తి పురుగుల మందు తాగి మృతి...భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# డాక్టర్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి : ముక్కెర ధనుష్ ( ఎస్ ఎఫ్ ఐ).




ఏటూరు నాగారం **(అఖండ భూమి)**

డాక్టర్ మృతికి కారణమైన వారిని కఠినంగా వెంటనే శిక్షించాలని ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏటూరునాగరం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర ధనుష్,బట్ట స్వామి లు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళ (డాక్టర్) వైద్యురాలపై అత్యాచారం చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించి ఉరితీయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే చర్య తీసుకోవాలని, ప్రభుత్వ దావకానల్లో పేషెంట్లకు ట్రీట్మెంట్ ఇస్తున్న క్రమంలో ఒక వైద్యురాలిపై ఇంత ఘోరమైన సంఘటన జరగడం మన భారత దేశానికి చెడ్డ పేరని కోరారు. అదేవిధంగా ఈ చర్యకు పాల్పడ్డ దుర్మార్గులను అక్కడున్న ప్రభుత్వం వెంటనే కఠినంగా శిక్షించి ఉరితీయాలని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఉమేష్,మనోజ్,సత్యనారయణ, వినోద్, అరవింద్ పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆధ్వర్యంలో మహిళా శక్తి కార్యక్రమం.

## కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మహిళా శక్తి కార్యక్రమం పైన డిపియంలు, అడిషనల్ పీడీతో ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎస్ హెచ్ జి బ్యాంక్ లింకేజి ప్రోగ్రెస్ చాల తక్కువగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసి మండలాల వారిగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పురోగతి సాదించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మిల్క్ ఎనిమాల్, బ్యాక్యర్డ్ పౌల్ట్రీ లక్ష్యం ప్రకారం గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు మైక్రో ఎంటర్ప్రైజెస్ గ్రౌండ్ పైన రివ్యూ చేయడం జరిగినది. ప్రతీ రోజు గ్రౌండింగ్ ప్రోగ్రెస్ ఉండాలని లేదంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు అలాగే జిల్లాలో 5 మహిళా శక్తి క్యాంటీన్ 20 రోజుల్లో ప్రారంభించాలని ఆదేశించడం జరిగినది మీ సేవ కేంద్రాలు గుర్తింపు చేయడం జరిగినది. అలాగే గ్రౌండింగ్ కూడా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు రెగ్యులర్గా ఫీల్డ్ విజిట్ చేసి స్కీముల గ్రౌండింగ్ కు బ్యాంకులలో సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు డిఆర్డిఓ మురళీ కృష్ణ , డి పి ఎం లు రవీందర్ రావు, సుధాకర్, రమేష్ బాబు, వకుల పాల్గొన్నారు

# సీనియర్ సిటిజన్స్ తమ శేష జీవితాన్ని ఆహ్లాదంగా గడపాలి

భద్రాచలం,**(అఖండ భూమి)**



సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా భద్రాచలం పట్టణం లోని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, భద్రాచలం డివిజన్ కార్యాలయంలో వయోవృద్ధులకు వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించుటకు గురించి మండల న్యాయ సేవా సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

ఈ సదస్సుకు భద్రాచలం జ్యూడిసియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా,అలాగే

అతిథులుగా టి చైతన్య భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాదులు పేరాల వెంకటేశ్వర్లు, పామరాజు తిరుమలరావు,ఎం. వి. రమ,పట్టణ సి ఐ సంజీవరావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా భద్రాచలం జ్యూడిషియల్ ప్రధమ శ్రేణి న్యాయమూర్తి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...సీనియర్ సిటిజెన్స్ కోసం అమలులో ఉన్నది మెయింటనెన్స్ అండ్ వెల్ఫేర్ అఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ గురించి వివరించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.చైతన్య మెయింటనెన్స్ చట్టం,ఉచిత న్యాయ సహాయం కోసం,మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి సేవలు వివరించారు. పట్టణ సీఐ సంజీవరావు మాట్లాడుతూ...ఎటువంటి ఇబ్బందులు వచ్చినా పోలీస్ స్టేషన్ కి వచ్చి తెలియచేయండి అని తప్పకుండా సీనియర్ సిటిజన్స్ కు పోలీస్ వారి సహాయం ఉంటుందని తెలిపారు.చట్టాల పట్ల అవగాహన కల్పించిన న్యాయమూర్తికి ఇతర న్యాయవాదులకు బందు వెంకటేశ్వరరావు,కె యస్. యల్ వి ప్రసాద్, మంగయ్య,కృష్ణ మూర్తి ధన్యవాదములు తెలిపారు.

ముందుగా మొదటి శ్రేణి న్యాయాధికారి ఎం వెంకటేశ్వర్లు,బందు వెంకటేశ్వరరావు,కె ఎస్ ఎల్ వి ప్రసాద్,డి కృష్ణమూర్తి,మాదిరెడ్డి రామ్మోహనరావు,వై మంగమ్మ,రాజబాబు, సుబ్బయ్య చౌదరి, తదితరులు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం వెంకటేశ్వర్లు శాలువాలతో సన్మానించారు.ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం వెంకటేశ్వర్లు భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు టీ చైతన్యలు బొకే లు ఇచ్చి ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో నాలం సత్యనారాయణ,ఐవి సత్యనారాయణ, అక్కయ్య,వి రాంబాబు, జగన్మోహనరావు,బి రాజు, కె ఎస్ ఏ ఎల్ ఎస్ ప్రభావతి,వీ రంగయ్య తదితరులు పాల్గొన్నారు. అత్యధిక సంఖ్యలో

# అలసత్వం ప్రదర్శించకుండా పంట రుణాలు రెన్యువల్ వేగవంతం చేయాలి.






కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

అలసత్వం ప్రదర్శించకుండ పంట రుణాల రెన్యువల్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ బ్యాంకర్లు మరియు వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ బ్యాంకర్లు వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ అధికారులలో సమావేశం నిర్వహించి సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించి తగు ఆదేశాలు జారి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రుణమాఫీ పొందిన ప్రతి రైతుకు పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని, ఇప్పటివరకు ఎస్బిఐ తో పాటు ఇతర బ్యాంకులలో పంట రుణాల రిషెడ్యూల్ చాలా తక్కువగా ఉందని వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయంతో పంట రుణాల రీషెడ్యూల్ చేయాలని, మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మరియు మహిళ శక్తి రుణాల మంజూరులో చాలా బ్యాంకులు వెనుకబడి ఉన్నాయని మహిళ రుణాల మంజూరుకు సహకరించాలని బ్యాంకర్లను ఆదేశించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ త్వరగా రుణాలను మంజూరు చేయించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ త్వరగా రైతులకు పంట రుణాలు మంజూరు అయ్యేలా బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు రుణమాఫీ కానీ జిల్లాలో 7087 మంది రైతులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని రుణమాఫీ కాని లక్షల లోపు, లక్షన్నర లోపు, రెండు లక్షల లోపు మరియు రెండు లక్షల పైన రైతుల వివరాలను గ్రామాలు, బ్యాంకులవారీగా రికార్డ్ చేసి ఆన్లైన్లో పెట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ ఏడిఏలు,

మండల వ్యవసాయ అధికారులు క్రమం తప్పకుండా పర్యటించి ఎరువుల ప్రస్తుత నిజమైన నిలువలు, ఆన్లైన్ నిలువలను పరిశీలించి తేడా రాకుండా చూసుకోవాలని, క్షేత్రస్థాయి పర్యటనలలలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరణించిన రైతు కుటుంబాలు త్వరగా భీమా డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 2000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 457 ఎకరాల్లో సాంక్షన్ చేయగా 275 ఎకరాల్లో మాత్రమే సాగు చేయడం జరిగిందని రైతులకు అధిక లాభాలను అర్జించిపెట్టే ఆయిల్ ఫామ్ సాగుపై పెద్ద మరియు ఇతర రైతులకు వివరించి లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని జిల్లా హార్టికల్చర్ అధికారి జ్యోతిని ఆదేశించారు.

జిల్లాలో పెండింగ్లో ఉన్న 69 మత్స్య సహకార సంఘాలకు త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి ని ఆదేశించారు. జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేలా పశువుల సంరక్షణ, రోగ నిరోధక శక్తి పెరిగేలా రెగ్యులర్ గా చేయవలసిన వ్యాక్సిన్లను పశువులకు వేయాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రాజేశ్వర్ ని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఎల్డిఎం రవికాంత్, బ్యాంకర్లు, ఏడిఏలు, మండల వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో పొదెం వీరయ్య కు అపూర్వ స్వాగతం...

**- మహిళలు మంగళహారతులు**

**- పట్టణంలో భారీ ర్యాలి - కదం తొక్కిన కాంగ్రెస్ కాంగ్రెస్ శ్రేణులు**

**- పొదెంకు ఘనంగా పౌర సన్మానం - కాంగ్రెస్ జెండానే పొదెం ఎజెండా వక్తలు**

**- కార్యకర్తల రుణం తీర్చుకుంటా : పొదెం**





భద్రాచలం,**(అఖండ భూమి)**

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతల స్వీకరించి తొలిసారిగా భద్రాచలం వచ్చిన ఏఐసీసీ సభ్యులు,టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం పలికాయి.తొలుత బ్రిడ్జి సెంటర్ కు చేరుకున్న పొదెం కు మంగళ హారతులు పట్టి ఘనంగా స్వాగతించారు.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల భారీ జన సందోహం నడుమ పొదెంను ఓపెన్ టాప్ జీపుపై ఊరేగింపుగా బ్రిడ్జి సెంటర్,అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్డు మీదుగా కేకే ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాసులు కాల్చి నాయకులు,కార్యకర్తలు, తమ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం కేకే ఫంక్షన్ హాల్లో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్యక్షతన పౌర సన్మాన సభ జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పట్టణానికి చెందిన ప్రముఖులు 'పొదెం'ను ఘనంగా సన్మానించారు.కార్యకర్తల రుణం తీర్చుకుంటా అన్న పొదెం వీరయ్య.సభను ఉద్దేశించి సన్మాన గ్రహీత, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ...పెద్ద ఎత్తున పౌర సన్మానంకు తరలివచ్చి,నా పై అభిమానంతో ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.కాంగ్రెస్ నాయకుల,కార్యకర్తల రుణం తీర్చుకుంటానని అందరినీ కంటికి రెప్పలా కాపాడుతానన్నారు.జిల్లా సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు.

**- వీరన్న అభినందనీయుడు : డాక్టర్ తెల్లం శాసనసభ్యులు, భద్రాచలం**

తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్యకు ప్రస్తుత భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందనలు తెలిపారు. తామిద్దరం సమన్వయంతో పనిచేసి భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని వెల్లడించారు.

**- పొదెంది కాంగ్రెస్ లో పెద్ద చరిత్ర : శ్రీరామచంద్రనాయక్, వైరా శాసనసభ్యులు**

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీలో పెద్ద చరిత్ర అని వైరా శాసనసభ్యులు రామచంద్రనాయక్ వెల్లడించారు.విలువలతో కూడిన ప్రయాణం పొదెంకే దక్కిందన్నారు.భద్రాచలం ప్రాంత ప్రజలు ఎంతో అదృష్టవంతులని కాంగ్రెస్ దిగ్గజాలు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ,సోనియా గాంధీ తదితరులు ప్రాంతంలో సంచరించిన విషయాన్ని గుర్తు చేశారు. పొదెం,డాక్టర్ తెల్లంలకు ఇద్దరికీ కూడా, ప్రభుత్వ పెద్దలతో మంచి సంబంధాలు ఉన్నాయని ఈ ప్రాంత అభివృద్ధి సమన్వయంతో చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,టిడిపి నాయకులు,పట్టణ ప్రముఖులు,వివిధ శాఖల అధికారులు,స్వచ్ఛంద సంస్థల నాయకులు, గిరిజన,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలును ఘనంగా నిర్వహించిన కలకారులు

బెల్లంపల్లి **(అఖండ భూమి)**
ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా గురువారం రోజున బెల్లంపల్లి పట్టణంలో సింగరేణి కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం





ఆద్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో జానపద కళాకారులు కేక్ కట్ చేసి జానపద సంబురాలు చేసుకొన్నారు.తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమండ్ల మధుకర్
మాట్లాడుతూ...ఫోక్ అనే పదాన్ని 22ఆగస్టు 1846 తొలిసారి ఉపయోగించిన విలియం జాన్ ధారుమ్ అనే భాషా శాస్త్రవేత్త స్పూర్తితో వరల్డ్ ఫోక్ డే ఆగస్టు 22న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు.పూర్వం నుండి ప్రజల కోసం,చైతన్యం కోసం,కళాకారులు నాటి కళలను బ్రతికిస్తూ నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తున్నాయని.జానపద కళలను బ్రతికించడం కళాకారుల పని అని వీటిని ప్రజలు ఆదరించాలని,అలాగే తెలంగాణ మలి దశ ఉద్యమంలో జానపద కళాకారులు ఆట పాటలో ముందు వరుసలో పాల్గొన్నారు.ప్రభుత్వ%శీ% కళాకారులను ప్రోత్సహించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు జంజంర్ల దినేష్ కుమార్,సీనియర్ జానపద కళాకారులు బొంకూరి రాంచందర్,జానపద గాయకులు తోటపెల్లి రాజేశ్వర్,బొంకూరి రవి కుమార్ (డప్పు కళాకారులు),పొతర్ల లింగయ్య,ఇనుముల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు...

## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై సమీక్ష హర్షణీయం

### అంకన్నగారి నాగరాజ్ గౌడ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**
కామారెడ్డి/బీబీపేట్.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థలం కోసం సీఎం, డిప్యూటీ సీఎంలు స్వయంగా తిరిగి



పరిశీలించడం విగ్రహ ఏర్పాటు విషయంలో రాజకీయం చేస్తున్న ప్రతిపక్ష పార్టీకి చెంపపెట్టు అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా అమలు చేస్తుంటే ప్రజాదరణ చూసి ఓర్వలేకపోతున్నారన్నారు తెలంగాణ రాష్ట్ర అధికారిక కేంద్రమైన సచివాలయ భవనంలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సగర్వంగా, సగౌరవంగా తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలో మాట్లాడుతూ, ఈ ఏడాది డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేదీ కూడా ప్రకటించారన్నారు డిజైన్లు, ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

## వినియోగదారుల మన్ననలనుపొందాలి



సూర్యాపేట ,**(అఖండ భూమి)**
నాణ్యత ప్రమానలు పాటిస్తూ వినియోగదారుల మన్ననలను పొందాలని మాజీ మంత్రి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు . గురువారం జిల్లా కేంద్రంలోని 14 వ వార్డు కుడకుడ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మహంకాళి గ్రాండ్, వెజ్, నాన్ వెజ్ ,మల్టీ రెస్టారెంట్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభించి మాట్లాడారు. హోటల్ నిర్వాహకులు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించాలన్నారు. నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో నచ్చిన రంగంలో రాణించేలా దూసుకుపోతున్నారని కొనియాడారు. పెద్దపెద్ద నగరాలకు, పట్టణాలకు దీటుగా సూర్యాపేట జిల్లా పోటీ పడుతుందని అన్ని సౌకర్యాలతో జిల్లా కేంద్రంలోని దుకాణాలు, మాల్స్, హోటల్స్, ఏర్పడడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేనారెడ్డి ,డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, హోటల్ నిర్వాహకులు మహంకాళి బాలకృష్ణ, మహంకాళి శివ, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి ,నాగుల వాసు, కోతి గోపాల్ రెడ్డి, గుర్రం ప్రకాష్ రెడ్డి, నాగయ్య, సురేష్, ఎస్ కే షరీఫ్ ,భరత్, ఉప్పి, శ్రీకాంత్ నాయకులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్పి డా. శబరిష్.



ములుగు నియోజకవర్గం, **(అఖండ భూమి)**
అజ్ఞాత వ్యక్తులు ఎవరైన పాత మొబైల్స్ లేదా పాడైన మొబైల్స్ కొంటాం అంటూ మీ దగ్గరికి వస్తే అప్రమత్తంగా ఉండాలని, జిల్లా ఎస్పీ షబరిష్ (ఐపీఎస్) సూచించారు. సైబర్ నేరాల్లో వినియోగించేందుకు పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సైబర్ సెక్యూరిటీ బ్యూరో రామగుండం పోలీసులు అరెస్టు చేశారు. సుమారు 4000 మొబైల్ ఫోన్లు, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నారు.పాత ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయిస్తే వాటిని సైబర్ మోసాలకు ఉపయోగించే అవకాశం ఉందని, డివైజ్ ఐడెంటిటీ కారణంగా అమ్మకందారులు కూడా నేరాలకు పాల్పడే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు. అందువల్ల ప్రజలు తమ పాత ఫోన్లను విక్రయించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ అమ్మినచో అమ్మకందారులు కూడా నేరస్తులుగా పరిగణించబడుతారని తెలియచేసారు.ఇటువంటి సైబర్ కేటుగాళ్ల ముఠాల వల్ల అమాయక ప్రజలు తమ కష్టార్జితం ద్వారా సంపాదించిన డబ్బును కోల్పోతున్నారని కావున ప్రజలు తమ పాత మొబైల్ ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మవద్దని సైబర్ నేరాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడాలని ప్రజలకు సూచించారు.

## బివిపేట్ మండల కేంద్రంలో గురువారం ధర్నా కార్యక్రమం



కామారెడ్డి జిల్లా : **(అఖండ భూమి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో విఫలం అయిందని జీసస్ వి వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ అన్నారు. బివిపేట్ మండల కేంద్రంలో గురువారం ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. కామారెడ్డి జిల్లా : బీబీపేట్ మండల కేంద్రంలో ఈరోజు బస్టాండ్ ప్రాంతంలో ఉన్న రోడ్డుపై 2 లక్షల రుణమాఫీ ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి మాఫీ చేయకుండా మూడు విడుదల పెట్టి రెండు లక్షల రూపాయలను ప్రభుత్వం కొంతమందికి అయినది ఉన్నారు. పూర్తిగా రుణమాఫీ చేయాలని బి ఆర్ ఎస్ మాజీ జిల్లా వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ మా ప్రభుత్వం ఉన్నప్పుడు రైతు బంధు పంటల సమయానికి వేశామని కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ఇప్పటివరకు రైతుబంధు ఇవ్వకపోవడం రైతులకు బాధాకరమంటూ ధర్నా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలమణి టిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు : ఎస్ఐ తాజుద్దీన్..

ఏటూరు నాగారం **(అఖండ భూమి)**
గుడుంబా విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. మండలంలోని రొయ్యూరు గ్రామానికి చెందిన సోదరి గంగరాజు 60 లీటర్ల గుడుంబా విలువ రూ.24000 తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు ఏటూరు నాగారం సిఐ సూచనల మేరకు మండలంలో గుడుంబా విక్రయాలు అరికట్టడం కోసం గుడుంబా రహిత మండలం గా తీర్చిదిద్దడం కోసం. ముత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గుడుంబాకు. మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన, గుడుంబా విక్రయించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 31వ వార్డు మహమ్మద్ ఖాసింబస్తిలో ప్రజల ఆరోగ్య రిత్య వైద్యశిబిరం ఏర్పాటు

### వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.. కౌన్సిలర్ గెల్లి రాయలింగు ఆధ్వర్యంలో నిర్వహణ...



బెల్లంపల్లి **(అఖండ భూమి)**
బెల్లంపల్లి మున్సిపాలిటీ పరది లోని 31వ వార్డు,మహమ్మద్ ఖాసింబస్తిలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందడంతో వార్డు కౌన్సిలర్ గెల్లి రాజలింగు యాదవ్ వెంటనే స్పందించి గురువారం వార్డు లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, ఛైర్పర్సన్ శ్వేత శ్రీధర్ లు సందర్శించారు.కార్యక్రమం లో వార్డు ప్రజలు,బస్తి ప్రజలు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య,ఏఎన్ ఎం లు,ఆశా వర్కర్లు,అంగన్వాడీ సిబ్బంది, ఐకెపీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల అవగాహనతో పారిశుద్ధ్య నిర్వాహన కార్యక్రమాలు సత్వరమే చేపట్టిన కౌన్సిలర్ గెల్లి రాజలింగు యాదవ్ ను అభినందించారు...

## భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి **(అఖండ భూమి)**
గురువారం రోజున భారతీయ జనతా పార్టీ ఎస్ సి మోర్చా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం కోడి రమేష్ మాట్లాడుతూ... అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల సభలో ఎస్సీడిక్లరేషన్ పేరుతో అబద్ధపు మాటలు చెప్పి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ డిక్లరేషన్ మరిచిపోయరన్నారు. అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయలన్నారు.
ప్రతి ఎస్సీ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలి. ఎస్సీ ఉప కులాలకు మాల మరియు మాదిగ కార్పొరేషన్లకు సంవత్సరానికి రూ 750 కోట్లు కేటాయించాలి. ఎస్సీ హాస్టల్స్ పునర్ నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే కేటాయించాలి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికై సబ్సిడీ రుణాలకు సంవత్సరానికి రూ 1000 కోట్లు కేటాయించాలి
లేనియెడల బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకొని ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చేంతవరకు పోరాడుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి మొగిలి.జిల్లా కార్యదర్శి నాగుల రాజన్న. ఎస్సీ మోర్చా మంచిర్యాల పట్టణ అధ్యక్షులు దేవరకొండ వెంకన్న. ప్రధాన కార్యదర్శి జాడి నరేందర్.ఎస్సీ మోర్చా నస్పూర్ పట్టణ అధ్యక్షులు సిరికొండ రాజు. ప్రధాన కార్యదర్శి తరళ్ళ విజయ్. ఎస్సీ మోర్చా లక్షట్ పేట మండల అధ్యక్షులు చంద్రయ్య. మద్దెల నరేష్. మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...





## తస్మాత్ జాగ్రత్త నకిలీ గల్ఫ్ ఏజెంట్ అరెస్టు

కామారెడ్డి **(అఖండ భూమి)**
దోమకొండ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన దండుగుల రవి అను వ్యక్తికి కువైట్ దేశంలో డ్రైవింగ్ అవకాశం ఉందని, ఎక్కువ జీతాలు వస్తాయని మోసపూరిత హామీలు ఇచ్చి గత సంవత్సరం ఒక లక్ష రూపాయలు వసూలు చేసి నేను ఏజెంట్ అని మాయ మాటలు చెపుతూ కువైట్ దేశానికి పంపినారనీ, అక్కడ కువైట్ దేశంలో ఏజెంట్ చెప్పిన విధంగా పని లభించకపోవడంతో అతను మోసపోయాడని గ్రహించుకొని అతి కొన్ని రోజులలోనే స్వగ్రామానికి తిరిగి వచ్చి తనకు జరిగిన మోసం పై దోమకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా , అట్టి పిటిషన్ ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా, సదరు వ్యక్తిని విచారణలో నకిలీ ఏజెంట్ గా గుర్తించి సదరు వ్యక్తి దోమకొండ మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన ఎరుకల మైసయ్య అలియాస్ మహేష్ అను వ్యక్తి ఏజెంట్ గా ఏ విధమైన లైసెన్సు లేకపోయినప్పటికీ, విదేశాలకు వెళ్ళడానికి ప్రయత్నించే వ్యక్తులకు తనను ఏజెంట్ గా పరిచయం చేసుకొని మోసపూరిత ఉద్యోగ హామీలు ఇచ్చి అధిక డబ్బులు వసూలు చేసి విదేశాలకు పంపిస్తున్నాడని దొరికిన సాక్ష్యాల మేరకు గురువారం రోజు సదరు వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని దోమకొండ పోలీస్ ఎస్ఐ డి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు తస్మాత్ జాగ్రత్త గా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యాశకు పోయి ఏజెంట్ కి ,నకిలీ ఏజెంట్ నీ తేడా గుర్తించకుండా అత్యాశకు పోయి నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు దోమకొండ పోలీస్ ఎస్ఐ డి ఆంజనేయులు సూచించారు ఇలాంటి వ్యక్తులు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ తెలిపారు

# రేవంత్ రెడ్డి..రైతు ద్రోహి

## -ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలి..మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి
## -దేవుళ్ళ సాక్షిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి
## -సిద్దులగుట్ట దేవుడు మహిమగలవాడు
## -నిన్ను వదిలిపెట్టడు.. వెంటాడతాడు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కి. దేవుళ్ళ సాక్షిగా ప్రమాణాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతులకు ఆంక్షలు విధిస్తూ అయోమయంలో పడేశాడని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. కేటీఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఆంక్షలు లేని రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గురువారం ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఆయన రైతులు. బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు. నియోజకవర్గాల్లో పర్యటించి ఆగస్టు 15 వరకు రైతులకు ఏకకాలంలో ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తానని దేవుళ్ళపై ప్రమాణాలు చేసి హామీ ఇచ్చి రుణమాఫీకి ఆంక్షలు విధిస్తూ రైతులకు మోసం చేశాడని ఆయన ఆరోపించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 13 సొసైటీలో పదివేల 250 రైతులు ఉంటే కేవలం 2500 మంది రైతులకు రుణమాఫీ అయ్యిందన్నారు. సిద్దుల గుట్ట సాక్షిగా ప్రమాణం చేశావు. సిద్దుల గుట్ట దేవుడు చాలా మహిమ గలవాడు. వదిలిపెట్టడు వెంటాడతాడు గుర్తుంచుకో రేవంత్ రెడ్డి అని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ హయంలో రైతులందరికీ సరైన సమయంలో రైతు బంధు వచ్చేదని. బిఆర్ఎస్ పార్టీ రైతు ప్రభుత్వమని. రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక ప్రభుత్వం అన్నారు. ఈనెల 24న. రైతు ఐక్య కార్యాచరణ కమిటీ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు. బిజెపి ఎంపీ. ఎమ్మెల్యేలు రైతులను పట్టించుకోవడంలేదని ఆయన ఎద్దేవా చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అయ్యేంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. ఆర్మూర్ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆయన ఆగ్రహించారు. బిఆర్ఎస్ నేతలపై కేసులు పెడితే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్. కౌన్సిలర్ గంగా మోహన్ చక్రు. నాయకులు అల్జాపూర్ మహేందర్. పోల సుధాకర్. బిఆర్ఎస్ కార్యకర్తలు. రైతులు పాల్గొన్నారు.

# కుక్కల బెడద నుండి కాపాడండి..

## -పట్టించుకోకపోతే..టాక్స్ కట్టము..
## విద్యానగర్ కాలనీవాసులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని విద్యానగర్ కాలనీ లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని. కుక్కల భారీ నుండి కాపాడాలని కోరుతూ గురువారం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో బుధవారం కాలనీవాసులపై కుక్కలు దాడి చేసి ఒకరిని తీవ్రంగా గాయపరిచాయని. అతనికి వెంటనే ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. కాలనీవాసులందరూ ప్రాపర్టీ టాక్స్ ను సక్రమంగా కడుతున్నారని. ఇప్పటికైనా కుక్కల భారీ నుండి రక్షించాలని. లేదంటే ప్రాపర్టీ టాక్స్ లు కట్టమని విద్యానగర్ కాలనీవాసులు హెచ్చరించారు.

# రైతులమీద ప్రేమ ఇప్పుడు పుట్టుకొచ్చిందా చిన్నయ్య:శేజల్

.బెల్లంపల్లి **(అఖండ భూమి)**





రైతుల మీద ప్రేమ ఇప్పుడు గుర్తొచ్చిందా చిన్నయ్యా
అధికారంలో ఉన్నప్పుడు అవే రైతుల భూముల్ని నీవు కబ్జా చేసి నప్పుడు గుర్తు రాలేదా నీకు చిన్నయ్య, అదే రైతులు నేన్నెల మండలానికి చెందిన నువ్వు అధికారంలో ఉన్నప్పుడు కలెక్టర్ కార్యాలయంలో ఆత్మ హత్య చేసుకున్నప్పుడు గుర్తు రాలేదా. ఆరిజిన్ డైరీని అడ్డుపెట్టుకుని రైతుల పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నప్పుడు నీకు గుర్తు రాలేదా, చిన్నయ్య రుణ మాఫీ గురించి కానీ,ప్రజల మాన ప్రాణాలతో చెలగాటమాడిన టీ ఆర్ ఎస్ (బీ ఆర్ ఎస్ )పార్టీకీ గాని మాట్లాడే అర్హత లేదన్నారు. ప్రశాంతంగా ప్రజలకు,రైతులకు,మేలు చేస్తున్న ప్రభుత్వంపై లేని పోనీ నిందలు వేస్తూ లా అండ్ ఆర్డర్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకునేది లేద. చిన్నయ్య రేపు నీవు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగితే నువ్వు రైతులకు,మాకు చేసిన అన్యాయం మీద నేను ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నాను అంటూ నేడు బెల్లంపల్లి ఆర్ డి ఓ కార్యాలయం దగ్గర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం షేజల్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల మాన ప్రాణాలతో చెలగాటం ఆడి తెలంగాణ రాష్ట్ర సాధకులం అని డబ్బాలు కొడుతూ ప్రజల్ని మోసంచేసి పదేళ్లు రాజ్యాధికారం చేసిన కే సి ఆర్ ఎం చేసారో తెలపాలని,లక్షల కోట్ల అప్పులు తెలంగాణ ప్రజల నెత్తిన పెట్టి ఈరోజు రుణమాఫీ మీద ధర్నాలు చేయడం హాస్యాస్పదం అని అన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల శ్రేయస్సు కోసం 2లక్షలు రుణమాఫీ చేసి తెలంగాణా ప్రజల మనసులో సిఎం రేవంత్ రెడ్డి చిరకాలం నిలుస్తారని అన్నారు.పదేళ్లు పరిపాలించిన బీ ఆర్ ఎస్,టీ ఆర్ ఎస్ ప్రజలకు ఏమి చేసారో తెలుపలని డిమాండ్ చేశారు.మోసపురిత ధర్నాలు ప్రజలు నమ్మరని ఆమె అన్నారు.లా అండ్ ఆర్డర్ ఇష్యూ చేస్తున్న దుర్గం చిన్నయ్య మీద తక్షణమే బైండోవర్ కేసులు నమోదు చేయాలనీ శేజల్ డిమాండ్ చేసారు.కార్యక్రమంలో ఆమె వెంట ఆదినారాయణ,ప్రియదర్శిని, రామాటేంకి బాబు,రైతులు తదితరులు ఉన్నారు...

# జనుల నోటి పదాలే జానపదం కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



ఒక సమూహంగా జీవించే వారి జీవన విధానం జానపదం ఫోక్ అనే పదాన్ని అనే పదం 22 ఆగస్టు 1846లో తొలిసారి ఉపయోగించిన విలియం జాన్ కారు స అనే శాస్త్రవేత్త స్ఫూర్తి తోనే వరల్డ్ ఫోక్ డే ను ఆగస్టు 22న ప్రపంచవ్యాప్తంగా జరు పుకుంటున్నారు. 18వ శతా బ్దంలోనే తెలుగు నాట మద్రాస్ సర్వేయర్ జనరల్ గా నియమి తులైన కల్నల్ కాలిన్ మెర్గంజి, కావాలి వెంకట బుర్రయ్య సహ కారంతో గ్రామ వివరాలు సేకర ణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో జానపద జీవన విధానంపై అనేక అంశాలను వెలుగులోకి తీసుకొచ్చారు. 19వ శతాబ్దం లో తెలుగువారి శిష్ట సాహిత్యా న్ని కళారూపాలను వెలుగులో కి తెచ్చిన వ్యక్తి సిపి బ్రౌన్. ఆ యన జంగమ పాటలు పల నాటి వీర చరిత్ర బొబ్బిలి వంటి జానపద వాంగ్మయాన్ని అందిం చారు. ఆ తర్వాత దక్షిణ భార త దేశంలోని మొదటిసారిగా విశ్వవిద్యాలయ స్థాయిలో జానపద విజ్ఞాన పరిశోధనకు నాంది పలికిన ఆచార్యబిరుదు రాజు రామరాజు ప్రథములు. ఆయన 1956లో తెలుగుజాన పద గేయ సాహిత్యం పై పరిశో ధన చేసి డాక్టర్ పట్టానందుకు న్నారు. తర్వాత కాలంలో ఎస్వీ జోగారావు,నేధులూరి గంగా ధరం, తోనేటి దౌనప్ప, నాయిని కృష్ణమూర్తి ,ఆర్ వి ఎస్, సుందరం వంటి పరిశోధకులు జానపద విజ్ఞాన వికాసానికి దోహదపడ్డారు. 2000 క్రితమే తెలుగు జానపద గీతాలుప్రసక్తి లో ఉన్నట్లు భాషా శాస్త్రవేత్తలు గుర్తించారు. గత సప్తశతిలో పల్లె పదాల ప్రస్తావన కనిపిస్తుం ది.పలుకూరి సోమనాథుడు తెలుగువారి మొదటి జానపద విజ్ఞాన శాస్త్ర కారుడిగా పేర్కొన వ చ్చు. ఆనాటి అనేక జీవన సంస్కృతులను కళారూపా ల ను పండితారాధ్య చరిత్ర బసవ పురాణంలో వెల్లడించారు. వీరి తో పాటు అనేకమంది కావ్యక ర్తలు ఆనాటి జానపద సంస్కృ తులను తమ కావ్యాల్లో ప్రస్ఫు టం చేశారు. జానపద కళలను సంస్కృతులను భవిష్యత్ త రాలకు అందించాల్సిన అవస రం ఉంది. జానపద కళా రూపా లను పరిరక్షణకు ప్రపంచ జాన పద దినోత్సవం అవలంబన కావాలి. నిరక్ష రాస్యులు సైతం తమ శ్రమను ఆధ్యాత్మిక కోణా లనుజానపదరూపంలోవ్యక్తపరుస్తారు. తెలంగాణలోనూ బతుకమ్మ పాటల రూపంలో కూడా జానపదాలు పల్లె పదాలు బాగా కనిపిస్తాయి. 20వ శతాబ్దం మధ్యలో జానపద అధ్యయనాల్లో కూడా పట్టణ ఇతిహాస భావన కల్పిం చింది. సినిమాల్లో కూడా జాన పద బానిలు బాగా ప్రాచుర్యం లోకి వచ్చాయి మాస్ మీడి యా ద్వారా ప్రాచర్యంలోకి వచ్చింది.లిఖిత రూపం లో లేని జాన పదాలు కొకళ్ళు.నేటి తరం నేర్చుకోవాలి.






# అడ్డగోలు ఆంక్షలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బి ఆర్ ఎస్ పార్టీ రణం

బెల్లంపల్లి **(అఖండ భూమి)**




గురువారం రోజున బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు.. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బెల్లంపల్లి,మాజీ శాసనసభ్యులు,దుర్గం చిన్నయ్య అధ్యక్షతన బెల్లంపల్లి పట్టణంలో ఆర్ డి ఓ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ రైతు ధర్నాకార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా నాయకులు, రైతులు మాట్లాడుతూ... కాంగ్రెస్ రైతు రుణమాఫీ ఒక పెద్ద మోసమని,కాంగ్రెస్ పూర్తి చేశామని చెప్పుకుంటున్న 2 లక్షల రుణమాఫీ పూర్తిగా బోగస్,మేనిఫెస్టోలో మాట ఇచ్చి చేసిన అతి పెద్ద మోసం.
దారుణమైన దగా, అదొక ఒకమాయ,కాంగ్రెస్ ఎన్నికల్లో రైతు రుణమాఫీ చేస్తానని చెప్పింది 40 వేల కోట్లు, ఎస్ఎల్బీసీలో చెప్పింది 49 వేల 500 కోట్లు,కేబినెట్ లో చెప్పింది 31 వేల కోట్లు,బడ్జెట్ లో చెప్పింది 26 వేల కోట్లు, మొన్న ప్రకటించింది మాత్రం 17,900 కోట్లు.కానీ ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు,కానీ ముందు చెప్పిన రైతుల లెక్క 47 లక్షలు అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించినట్టుగా చేసిన రుణమాఫీ 17,934 కోట్లు,లబ్ధి చేకూరింది కేవలం 22 లక్షల రైతులకు మాత్రమే.
బీఆర్ఎస్ మొదటిసారి చేసిన లక్ష రుణమాఫీలోనే
35 లక్షల మంది రైతులకు 17 వేల కోట్లమాఫీ జరిగింది. అప్పుడు లక్షవరకు రుణమాఫీ చేస్తేనే 17వేల కోట్లు అయినప్పుడు ఇప్పుడు 2 లక్షలమాఫీకి 18వేల కోట్లుమాత్రమేనా?ఈ ఒక్కమాట చాలు కాంగ్రెస్ చేసిన మోసం ఏంటో చెప్పడానికి.రైతు రుణమాఫీ, రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు రైతుల నేరుగా రైతు ఖాతాల్లోకి వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం.ఏక కాలంలో రుణమాఫీ అని మొత్తం మూడు విడతల్లో మమ అనిపించారు.మళ్ళీ దీనికి అడ్డమైన షరతులు,ఆంక్షలు.
రేషన్ కార్డు,ప్రభుత్వ ఉద్యోగం, ఇన్కమ్ టాక్స్,పాస్ బుక్ లో పేర్లు లేవంటూ కుంటి సాకులతో రైతులను మోసం చేస్తున్నారు.కొర్రీలు..కోతలు పెట్టి అన్నదాతలను నిండాముంచారు.అర్హులైన రైతుల్లో పావుశాతం మందికి కూడా మాఫీ కాలేదు 75 శాతం మందికి ఎగ్గొట్టి అరకొరగా చేసిన రుణమాఫీని గొప్పగా చెప్పు కోవడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం.సవాలక్ష కొర్రీలు దిక్కుమాలిన ఆంక్షలతో లక్షలాది మంది రైతులకు తీరని అన్యాయం చేసిండు సీఎం రేవంత్.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు అందోళలు, నిరసనలు మొదలు పెట్టారు. బ్యాంకుల చుట్టూ,అధికారుల చుట్టూ తిరిగి తిరిగి రైతులు మొర పెట్టుకుంటున్నా పట్టించుకునే నాధుడు లేడు.
డెడ్ లైన్లు,అడ్డగోలు మాటలతో రుణమాఫీ ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.ఎన్నికల హామీల్లో భాగంగా డిసెంబర్ 9 తేదీన..ఏకకాలంలో 2 లక్షలమాఫీ చేస్తాం.రేపే బ్యాంకులకు ఉరికురికి లోన్ తెచ్చుకోండని చెప్పి ఇప్పుడు కేవలం 17,934 కోట్లురూపాయలు22 లక్షల 37వేల 848 మంది రైతులకు మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారు.లక్షలాది మంది రైతులు ఆందోళనలో ఉంటే..కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేసుకుంటుంది. రైతు భరోసాను ఎగగొట్టి రైతు రుణమాఫీ పేరిట చేసిన డ్రామా ఫెయిలైపోయింది.కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతన్న తిరగబడటానికి సిద్ధంగా ఉన్నాడు.రేపటి నుంచి కాంగ్రెస్ వాళ్ళు ఊళ్లల్లో తిరగలేని పరిస్థితి ఉంటది.రుణమాఫీ మొత్తం అయ్యిందంటూ సీఎం రేవంత్ రెడ్డి ఓ వైపు ప్రగల్భాలు పలుకుతుంటే మరోవైపు మంత్రులు మాత్రం రుణమాఫీ ప్రక్రియ పూర్తి కాలేదంటున్నారు.ఇంకా కొనసాగుతుందని చెబుతున్నారు.మొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల 2 లక్షల రుణం మాఫీ అయ్యిందని అన్నారు. సాంకేతిక కారణాలతో పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఇంకో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రూ.12వేల కోట్లు ఇంకా రైతుల ఖాతాలో వేయాల్సి ఉందని అంటాడు.ఇక డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రైతుల ఖాతాల్లో రూ.7500 కోట్లు మాత్రమే జమ అయ్యిందంటారు. ప్రభుత్వం చెప్పిన లెక్కల్లోనే ఇంత తేడా ఉంది అంటే అసలు ఈ ప్రభుత్వానికి ఎంత రుణమాఫీ అయ్యిందో తెలుసా? లేదా? ఏదీ నిజం?ఎవరినీ నమ్మాలి?
అందుకే లక్షలాది మంది రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది.ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ అయ్యేదాక ఆగేది లేదు,కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బత్తుల సుదర్శన్,బెల్లంపల్లి మున్సిపల్,కో ఆప్షన్ మెంబెర్ వాజిద్,పట్టణ జనరల్ సెక్రటరీ రెవెల్లి విజయ్ కుమార్,టీ ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్,అలాగే టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు...

# సపాయి కార్మిక నూతన సంఘం ఎన్నిక.

ఏటూరునాగారం, **(అఖండ భూమి)**




ఏటూరు నాగారం మండల కేంద్రంలో, మేజర్ గ్రామ పంచాయితీ లో సఫాయి సిబ్బంది, మల్టి పర్పస్ వర్కర్లు కలిసి గురువారం కమిటీ ఏర్పాటు చేసుకున్నారు.ఈ కమిటీ అధ్యక్షుడిగా ఎండి మీనాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉ పాధ్యక్షుడు గా మామిడి రాంబాబు,ప్రధాన కార్యదర్శి గా, పండగ అనిల్,కార్యదర్శి. పూనం చుక్కయ్య, సలహా కార్యదర్శులు కొడిపుంజుల సమ్మక్క, మామిడి భూలక్ష్మి, కోశాధికారి వావిలాల సతీష్, ప్రచార కార్యదర్శి చిమ్మని కిరణ్ మరియు గ్రామ పంచాయితీ మల్టి పర్పస్ వర్కర్లు 38 సిబ్బంది సమక్షం లో ఈ కమిటీ ఎన్నుకోవడం జరిగింది అని విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు

# ప్రజలకు మెరుగైన రీతిలో రెవెన్యూ సర్వీసులు అందించండి

## అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు,,, రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా








నంద్యాల, ఆగస్టు 22 (అఖండ భూమి) : రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సర్వీసులు అందిస్తే గ్రీవెన్స్ తగ్గుతాయని ఈ మేరకు రెవెన్యూ అధికారులు అవినీతికి ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ అంశాలపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఎ.పద్మజ, ఆర్డీఓలు మల్లికార్జున్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఎం. దాసు అన్ని మండలాల తాసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు, మ్యుటేషన్, భూ ఆక్రమణలకు సంబంధించి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని... స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండా, వెబ్ లాండ్ లో నమోదు చేయకుండా, ల్యాండ్ లిటికేషన్ లో ఉంచి అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడైతే సంబంధిత అధికారులపై తీవ్ర కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో 32 వేల ఎకరాల అసైన్డ్ భూములు, మరో 32 వేల ఎకరాలు ఇనాం భూములను విధివిధానాలు అవలంబించకుండా డిపట్టా ఇచ్చారనీ, వీఆర్వో, పంచాయతీ సెక్రటరీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చినట్లయితే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంగా ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ కర్నూలు నుండి ఇంకా భూ రికార్డులు తెప్పించుకోలేదని శనివారంలోగా రికార్డులన్నీ తెప్పించుకోవాలని కలెక్టరేట్ ఏవో ను ఆమె ఆదేశించారు. అన్ని తాసిల్దారుల కార్యాలయాలలోని రికార్డ్ రూములను తాను పర్యవేక్షిస్తానని క్రమ పద్ధతిలో రికార్డులు ఉంచాలని రికార్డుల నిర్వహణను బట్టి మీ పనితీరును అంచనా వేస్తామన్నారు. ఏపీ సేవా సర్వీసులకు సంబంధించి 24 గంటలు, 48 గంటలు, 72 గంటల్లో పరిష్కరించే సమస్యలను నిర్ణీత గడువులోగా సర్వీసులు అందిస్తే పీజీఆర్ఎస్ కు గ్రీవెన్స్ తగ్గుతాయన్నారు. వీఆర్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్, డిప్యూటీ తాసిల్దార్ తదితర సిబ్బంది వద్ద పెండింగ్ లో వుంచకుండా నిర్ణీత కాల పరిమితిలోగా క్లియర్ చేయాలన్నారు. పరిష్కరించదగ్గ సమస్యలను ఒక రోజులో పూర్తి చేయడము, ఒక రోజులో పరిష్కరించాల్సిన సమస్యలను దీర్ఘకాలికంగా పెంచుకుంటూ పోవడము సరైన పద్ధతి కాదన్నారు. రెవిన్యూ అంశాల్లో అవినీతి అక్రమాలకు అవకాశం ఇవ్వకుండా పనితీరును మెరుగు పరుచుకుంటూ విధులు నిర్వహించాలన్నారు. ఏపీ సేవ పోర్టల్ లో బియాండ్ ఎస్ ఎల్ లో ఉన్న సర్వీస్ లను తనకు ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వచ్చేనెల రెండవ వారం నుండి రెవెన్యూ సదస్సులు జరగనున్నాయని ఇందుకు సంబంధించి ఇనాం, ఆర్ఎస్ఆర్, అడంగల్ తదితర రెవెన్యూ రికార్డులను అందుబాటులో ఉంచుకొని సీనియర్ అధికారులు ఎవరొచ్చినా తడబడకుండా సమాధానాలు చెప్పాలని ఆమె రెవెన్యూ అధికారులును ఆదేశించారు. ఏ గ్రామంలో ఎలాంటి సమస్యలు వస్తాయో విశ్లేషించుకుని ఆయా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సిద్ధంగా వుండాలన్నారు. జిల్లాలో 112 లోకాయుక్త కేసులు ఉన్నాయని అందులో 36 రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నాయని ఇందుకు సంబంధించిన రికార్డులన్నీ తాను పరిశీలిస్తానని అందుకు తగ్గ నివేదికల సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హైకోర్టులో కేసు ఫైల్ అయిన వెంటనే కౌంటర్ ఎందుకు వేయడం లేదని, కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ అమలు చేయకుండ కంటెంప్ట్ కు ఎందుకు వెళ్తున్నారని ఆమె ప్రశ్నించారు. ప్రజలతో రెవెన్యూ శాఖ సత్సంబంధాలు కలిగి ఉండాలని చేయగలిగిన పనిపై ప్రత్యేక ఫోకస్ పెట్టి పూర్తిచేయాలని, చెయ్యలేని పనికి తగు రీతిలో సమాధానం ఇన్వా సర్ది చెప్పాలన్నారు. జాతీయ రహదారులు, రైల్వేస్, ఆర్ అండ్ బి దారులకు అవసరమైన భూసేకరణను నిర్ణీత కాల వ్యవధిలో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

# హీరో విజయ్ కీలక ప్రకటన పార్టీ జెండా అవిష్కరణ



(అఖండ భూమి) : తమిళ స్టార్ హీరో విజయ్ దళపతి కీలక ప్రకటన చేశారు. తన పార్టీ తమిళగ వెట్రి కజగం జెండాను ఆయన రిలీజ్ చేశారు. చెన్నైలోని పనయూర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉదయం 9గంటలకు పార్టీ జెండాను ఆయన అవిష్కరించారు. ఎరుపు, పసుపు రంగు కలిపి రెండు ఏనుగులతో జెండా ఉంది. మధ్యలో ఒక పువ్వు కూడా ఉంది. అనంతరం పార్టీ సిద్ధాంతాలను విజయ్ ప్రకటించారు. కులం,మతం, ప్రాంతం, లింగం అనే విభేదాలు లేకుండా అందరికీ సమానమైన అవకాశాలు కలిపించడమే తమ పార్టీ లక్ష్యమని విజయ్ చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయ్ తమిళగ వెట్రి కజగం పార్టీని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై ఫోకస్ చేసిన విజయ్.. తొలి అడుగుగా జెండా అవిష్కరణ చేశారు. త్వరలో విజయ్ చెన్నైలో ఓ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలలో ఆయన పార్టీ ఏ రాజకీయ కూటమికి మద్దతు ఇవ్వలేదు. తమిళనాడులో అధికార డీఎంకె నేతృత్వంలోని కూటమి ఎన్నికలలో విజయం సాధించింది. ఇదిలా ఉంటే విజయ్ తాజా చిత్రం గాట్ (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్) సెప్టెంబర్ 5న విడుదలకు సిద్ధంగా ఉంది.

# నిర్ణయించిన ధరకే ట్రాక్టర్/లారీ యాజమాన్యాలు ఇసుక రవాణా చేయాలి

## అధిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, ఆగస్టు, 22 (అఖండ భూమి) : ట్రాక్టర్/లారీ యజమానులు ప్రభుత్వం నిర్దేశించిన ధరకు మాత్రమే ఇసుక రవాణా చేయాలని, అంతకుమించిన ధరను వసూలు చేస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా స్పష్టం చేశారు.గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి అధికారులతో బోట్ మెన్ సొసైటీలు, ట్రాక్టర్, లారీ యాజమాన్యాలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి.బెలగల్ మండలంలోని కొత్తకోట, కె.సింగవరం, పల్లెదొడ్డి, ముడుమాల, ఈర్లదిన్నె గ్రామాలలోని ఐదు డిసిల్టేషన్ పాయింట్లలో ప్రజలకు ఇసుక అందుబాటులోకి రానుందన్నారు.. ఇసుక ధర తవ్వకంతో పాటు జిఎస్టీ, లోడింగ్, సీనరేజ్ తదితర చార్జీలు కలిపి ఒక టన్ ధరకు వినియోగదారుడు మొత్తం రూ.326/– చెల్లించేలా కమిటీ నిర్ణయించిందన్నారు.. ఇసుక రవాణా కు సంబంధించి, డీసిల్టింగ్ పాయింట్ నుండి 20కి.మీ లోపు ఉంటే ట్రాక్టర్ (4.5 టన్స్) రూ.1400/–, 6 టైర్స్ లారీ (10 టన్స్) రూ.2000/–, 10 టైర్స్ లారీ (18 టన్స్) రూ.3600/–, 12 టైర్స్ లారీ (22 టన్స్) రూ.3840/–, 16 టైర్స్ లారీ (31 టన్స్) రూ.4480/– గా నిర్ణయించడం జరిగిందని, 20కి.మీ దాటితే ఒక కిలో మీటర్ కు, ఒక టన్ కు రూ.8/–, అదే 16 టైర్స్ లారీకి మాత్రం ఒక కిలో మీటర్ కు, ఒక టన్ కు రూ.7/–ల చొప్పున అదనంగా వినియోగదారుడు నుండి తీసుకోవచ్చని, అంతకంటే ఎక్కువగా వినియోగదారుడు వసూలు చేస్తే వాహనాలను బ్లాక్ లిస్ట్ లోకి తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఇసుకను రవాణా చేసే ట్రాక్టర్/లారీ యజమానుల వివరాలన్నింటినీ ప్రదర్శించడం జరుగుతుందని, ఆ వాహనాలను మాత్రవే అక్కడికి అనుమతించడం జరుగుతుందన్నారు. ఈ వివరాలను బుకింగ్ పాయింట్ల వద్ద కూడా ఏర్పాటు చేయాలన్నారు. రోజుకు సుమారుగా 250 మంది వినియోగదారులకు ఇసుక సరఫరా చేసే దిశగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇసుక డిసిల్టేషన్, స్టాక్ పాయింట్స్, రీచ్ ల వద్ద తహశీల్దార్, ఆర్డీఓ ఇసుక తవ్వకం, రవాణా పై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. అక్రమంగా ఇసుక సరఫరా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సంబంధిత 5 శాఖల సిబ్బంది ఒక టీమ్ గా ఏర్పడి ప్రతి డిసిల్టేషన్ పాయింట్స్ వద్ద ఉండడంతో పాటు పోలీసు చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి రీచ్ లో సిసి కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ఆదేశించారు. అంతేకాకుండా ఇసుక పాయింట్స్ వద్ద మ్యాప్స్, ధరల పట్టిక, ఇసుక అమ్మకం.వివరాలతో పోస్టర్ లు ఏర్పాటు చేయాలన్నారు.. వాహనాల ధర పట్టికను కూడా ప్రతి స్టాక్/బుకింగ్ పాయింట్ వద్ద ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటి వరకు సి.బెలగల్ తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉన్న గ్రామ సచివాలయంలో, మైనింగ్ కార్యాలయంలో బుకింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయాలని, బుకింగ్ రశీదులు కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఐదు డిసిల్టేషన్ పాయింట్లకు సి.బెలగల్ తహశీల్దార్ ను ఇంఛార్జిగా నియమించామన్నారు. అదే విధంగా కౌతాళం మండలంలోని గుడికంబాలి, నదిచాగి, మరలి లను ఓపెన్ ఇసుక రీచ్ లుగా ప్రతిపాదించడం జరిగిందని, వాటికి ఈ నెల 31వ తేదిన పబ్లిక్ హియరింగ్ జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, ఆదోని ఇంఛార్జి సబ్ కలెక్టర్ విశ్వనాథ్, గనుల శాఖ డిడి రాజశేఖర్, డిటిసి శ్రీధర్, సెబ్, పర్యావరణ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనల అమలులో విఫలం ..

## ట్రాఫిక్ పోలీసులపై ఏపీ హైకోర్టు అసహనం




(అఖండ భూమి) : 99శాతం మంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించకుండానే వాహనాలు నడుపుతున్నారని హైకోర్టు వ్యాఖ్య హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని ఇచ్చిన అదేశాలకు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టీకరణ పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని హోంశాఖకు ఆదేశాలు ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించాలనే నిబంధనను అమలు చేయడంలో రాష్ట్రంలో ట్రాఫిక్ పోలీసులు విఫలమయ్యారని ఏపీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మోటారు వాహన చట్టం నిబంధనలు పాటించేలా ఆదేశించాలని కోరుతూ న్యాయవాది యోగేష్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఎలక్ట్రానిక్ విజిలెన్స్ ఉండాలని కోరారు. ఈ పిటిషన్ పై బుధవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ వెంకట జ్యోతిర్మయితో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంలో ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు సంతృప్తికరంగా లేవని వ్యాఖ్యానించింది. 99 శాతం మంది హెల్మెట్ ధరించకుండానే ద్విచక్ర వాహనాలు నడుపుతున్న విషయాన్ని తాము గమనించామని చెప్పింది. హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని తాము గతంలో ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. తాము ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత ఎంత మంది ప్రమాదాల్లో మరణించారు? ఇప్పటి వరకూ ఎన్ని చలనాలు విధించారు? తదితర వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీలను ధర్మాసనం ఆదేశించింది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# తెలంగాణ రాష్ట్రంలో భారీగా పెరిగిన డెంగ్యూ కేసులు..



(అఖండ భూమి) : గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. దీంతో వాతవరణంలలోని కూడా అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ వాతవరణంలోని వచ్చిన మార్పులు కారణంగా.. నగరంలో వైరల్ ఫీవరస్ తో పాటలు దోమల బెరద కూడా ఎక్కువగా ఉంటుంది. ఏ మూల చూసిన విపరీతమైన దోమలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే ఈ దోమల బెరద వలన రాష్ట్రంలో డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఎక్కడ చూసినా, డెంగ్యూ, గన్యా, మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ముఖ్యంగా పట్నం, పల్లె అని తేడా లేకుండా.. ఈ జ్వరాల బారిన పడి హాస్పిటల్స్ రోగులతో కిటకిటలాడుతున్నాయి. దీంతో కొన్ని ప్రభుత్వ ఆసుపత్రతల్లో అయితే ఏకంగా ఓపీకే సగటున 10 నుంచి 30 శాతం వరకు పెరిగినట్లు అధికారులు తెలిపారు.మరోవైపు ప్రైవేట్ హాస్పిటల్స్ లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇకపోతే గత ఇరవై రోజులుగా ఈ జ్వరల బారిన పడుతున్న వారి సంఖ్య భారీగా పెరిగిపోతుందని తాజాగా అధికారులు తెలిపారు. ఆ వివరాల్లోకి వెళ్తే..ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో డెంగీ డేంజర్ బెల్స్ భారీగా మారు మోగుతున్నాయి. ముఖ్యంగా గత రెండు నెలలుగా రాష్ట్రంలోని వైరల్ ఫీవర్స్, జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరరి అధికారులు తెలిపారు. ఇక ఈ వర్షాల కారణంగా కొన్నిరోజులుగా రాష్ట్రంలో పారిశుద్ధ్యం లోపించడంతో దోమల విపరీతంగా పెరిగిపోయాయి. దీని ఫలితంగా డెంగీ, మలేరియా, గన్యా వంటి జ్వరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రధానంగా హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం వంటి జిల్లాల్లో కూడా ఈ డెంగీ కేసులు ఎక్కువగా రికార్డ్ అవుతున్నట్లు తెలంగాణ వైద్యారోగ్యశాఖ అధికారులు తాజాగా వెల్లడించారు. కాగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 4,395 డెంగీ కేసులు నమోదవ్వగా.. అందులో మూడో వంతు హైదరాబాద్ నగరంలోనే ఎక్కువగా నమోదైనట్లు తెలిసింది. ఇక ఇప్పటి వరకు అనధికారికంగా ఈ కేసులు అంతకు 10 రెట్లు అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ జ్వరాల కారణంగా ప్రభుత్తవ హాస్పిటల్స్ కు వస్తున్న రోగులలో గన్యా, మలేరియా, డెంగీతో పాటు జపనీస్ ఎన్‌సెఫలైటిస్ లక్షణాలు కూడా ఉంటున్నాయని వైద్యాధికారులు చెబుతున్నారు. అందుకే అనుమానిత కేసులకు రక్త నమూనాలు సేకరించి నిర్ధారిస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే పరిస్థితి చాలా దారుణంగా ఉందని,కొన్ని కుటుంబాల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది జ్వరాల బారినపడి హాస్పిటల్‌కు క్యూ కడుతున్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పడకలు సరిపోక ఓపీలోనే ట్రీట్‌మెంట్ చేసి పంపిస్తున్నమని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఈ డెంగ్యూ జ్వరాలు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయి కాబట్టి దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. అలాగే కాచి చల్లార్చి వడపోసిన నీరు మాత్రమే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తినవద్దని అంటున్నారు. దీంతో పాటు జ్వరం, విపరీతమైన దగ్గు, తుమ్ములు, ఆయాసం వంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# నేడు విశాఖలో మాజీ ముఖ్యమంత్రి,

## వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ పర్యటన



(అఖండ భూమి) : అచ్యుతాపురం సెజ్ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిన ఘటనలో గాయపడి అనకాపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రేపు ఉదయం 11 గంటలకు వైయస్ జగన్ గారు పరామర్శించనున్నారు. ఉదయం 8 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10 గంటలకు విశాఖ చేరుకుంటారు, అక్కడి నుంచి నేరుగా అనకాపల్లి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించనున్నారు.

# ఇకపై జిల్లాలో టన్ను ఇసుక 326 రూపాయలకే అందించనున్నాం

-సి.బెళగల్ మండలంలో గుర్తించిన 5 డీసిల్టింగ్ పాయింట్ల నుండి ప్రజలకు అందుబాటులో ఇసుక

-నిర్ణయించిన ధర ప్రకారమే వాహనదారులు ఇసుక రవాణా చేయాలి

-సెప్టెంబర్ 11 నుండి న్యూ సాండ్ పాలసీ విధానం, ఆన్లైన్ బుకింగ్ వెసులుబాటు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది

-జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఆగస్టు 22 (అఖండ భూమి) : ఆగస్టు 23 వ తేది నుండి టన్ను ఇసుక 326 రూపాయలకే ప్రజలకు అందుబాటులోకి రానుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇసుక, ఇతర అంశాలపై ఎస్పీ జి.బిందు మాధవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తోందన్నారు.. ప్రస్తుతం గుడికంబాలి స్టాక్ పాయింట్ నుండి ఇసుకను అందించడం జరుగుతోందన్నారు.. ఇకపై సి.బెళగల్ మండలంలోని ఐదు డీసిల్టింగ్ పాయింట్ల ద్వారా ప్రజలకు ఇసుక అందుబాటులోకి రానుందన్నారు.. ఈ రోజే ఐదు డీసిల్టింగ్ పాయింట్లకు అనుమతులు వచ్చాయని, గురువారం నుండి ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. ఇసుక ధరను కూడా తగ్గించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో టన్ను ఇసుక ధర 335 రూపాయలు ఉండగా ప్రస్తుతం అందులో 9 రూపాయలు తగ్గించి, టన్ను ఇసుక ధరను 326 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇసుక ఉచితంగానే ఇవ్వడం జరుగుతోందని, ఇసుక తవ్వకం, లోడింగ్, సీనరేజ్, జీఎస్టీ లకు మాత్రమే రూ. 326 లు చెల్లించాల్సి ఉంటుందన్నారు.. అదే విధంగా ఇసుక ట్రాన్స్పోర్టేషన్ కు చేసేందుకు వాహనాలకు ఎక్కువ ధరలకు చెల్లించకుండా వాహనదారులతో మాట్లాడి రవాణా ధరలను ఫిక్స్ చేయడం జరిగిందన్నారు.. ఈ ధరలకే రవాణా చేయాలని, అధిక ధరలతో ట్రాన్స్పోర్ట్ చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ట్రాన్స్పోర్టేషన్ కి సంబంధించి 20 కిలోమీటర్ల వరకు ట్రాక్టర్ కి 1400 రూపాయలు, 6 టైర్లు ఉన్న లారీకి 2 వేల రూపాయలు, 10 టైర్లు ఉన్న లారీకి 3,600 రూపాయలు, 12 టైర్లు ఉన్న లారీకి 3,840 రూపాయలు, 16 టైర్లు ఉన్న లారీకి 4,480 రూపాయలు ధరలు నిర్ణయించడం జరిగిందని, 20 కిలోమీటర్ల పైన ప్రతి కిలోమీటర్ కి 8 రూపాయలను చెల్లించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. కొత్తగా నిర్ణయించిన ఇసుక ధర, ట్రాన్స్పోర్టేషన్ కి సంబంధించిన వాహనాల ధరలను ప్రజలకు తెలిసే విధంగా ప్రదర్శించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 5 డీసిల్టింగ్ పాయింట్లలో సి సి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని, అందుకు సంబంధించిన లైవ్ ఫీడ్ ఆర్డీవో, తహసీల్దార్లు, పోలీస్ వారికి అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద 5 శాఖలతో కూడిన అధికారులతో టీమ్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన 5 టన్నుల ఇసుకను సీజ్ చేయడంతో పాటు 15 లక్షల రూపాయల పెనాల్టీ కూడా విధించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 11 నుండి న్యూ సాండ్ పాలసీ విధానం, ఆన్లైన్ బుకింగ్ వెసులుబాటు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, అంతవరకు కర్నూలు గనుల శాఖ కార్యాలయంలో ఒక బుకింగ్ పాయింట్ ను, సి.బెళగల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న సచివాలయంలో ఒక బుకింగ్ పాయింట్ ను ఏర్పాటు చేశామన్నారు... వినియోగదారులు నేరుగా బుకింగ్ పాయింట్ వద్దకు వెళ్లి ఇసుకను బుక్ చేసుకోవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. త్వరలో మరో 3 ఓపెన్ రీచులను ఓపెన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు..వాటికి పబ్లిక్ హియరింగ్, పర్యావరణ అనుమతులు రావలసి ఉందన్నారు.. ఈ ప్రక్రియలు పూర్తి కాగానే వాటిని కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే డిస్ట్రిక్ట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004256042 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని, అదే విధంగా మెయిల్ ద్వారా dmgokurnoolsandcomplaints@yahoo.com కూడా ఫిర్యాదు చేయవచ్చని, వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

## స్పెషల్ సమ్మ రీ రివిజన్ కు ప్రజలు సహకరించాలి

ఓటర్ల జాబితా కు సంబంధించిన స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2025 ప్రక్రియ ఈ నెల 20 వ తేది నుండి జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. బూత్ లెవెల్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ కి వెళ్తున్నారని, బిఎల్వో లు ఇళ్ల వద్దకు వచ్చినపుడు ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యువ ఓటర్లు నమోదు చేసుకోవాలన్నా, మార్పులు, చేర్పులు చేసుకోవాలన్నా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆగస్టు 20 వ తేది నుండి అక్టోబర్ 18 వ తేది వరకు ఇంటింటి పరిశీలన జరుగుతుందని, అక్టోబర్ 19 నుండి క్లెయిమ్ లు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, 2025వ సంవత్సరం జనవరి 6వ తేది నాడు ఓటర్ల తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని, అర్హులైన ఓటర్ లు ఓటర్ గా ఎన్రోల్ చేసుకోవాలని కలెక్టర్ వివరించారు.

## పంట నష్ట పరిహారం కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు

ఆగస్టు 20, 21 వ తేది కురిసిన వర్షాల కారణంగా పత్తికొండ, ఆస్పరి, హాలహర్వి, హొళగుంద, గోనెగండ్ల తదితర 7 మండలాల్లో 4,500 హెక్టార్లలో పంట నష్టం జరిగిందన్నారు..పొలాల్లో ఉన్న నీరు తగ్గుముఖం పట్టిందని, పంట నష్టాన్ని పరిశీలించి ప్రతిపాదనలను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు.

## ఆగస్టు 23 న గ్రామ సభలు

జిల్లాలో ఉన్న 426 గ్రామ పంచాయతీలలో స్వర్ణ గ్రామపంచాయతీ పేరుతో 4 అంశాలతో గ్రామసభలు నిర్వహించనున్నామన్నారు.. గ్రామసభల నిర్వహణకు సంబంధించి ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారిని ఇప్పటికే నియమించామన్నారు.. హౌస్ హోల్డ్ ఎసెన్షియల్స్, విలేజ్ ఎసెన్షియల్స్ రోడ్ కనెక్టివిటీ, భవిష్యత్ ప్లానింగ్ అంశాలపై గ్రామ సభలు జరుగుతున్నాయని, %ఝ% మేరకు గ్రామ, మండల, జిల్లా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు..

అవసరాన్ని బట్టి హాస్టల్ లేదా కెజిబివి లేదా గురుకులం అందుబాటులో ఉండే విధంగా ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపుతున్నామని, వచ్చే ఏడాది వీటిని ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పెట్టామని, ఇతర రాష్ట్రాల నుండి బస్సులలో గంజాయి సరఫరా కాకుండా ర్యాండమ్ గా బస్సులను చెక్ చేయాలనే ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగిందన్నారు.. గంజాయి కేసులు పూర్తిగా లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ప్రెస్ కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, గనుల శాఖ డిడి రాజశేఖర్ పాల్గొన్నారు.

# బీసీ, ఈబీసీ కల్యాణలక్ష్మి పథకం



తెలంగాణ (అఖండ భూమి): బీసీ, ఈబీసీ కల్యాణలక్ష్మి పథకం కోసం 2024-25 సంవత్సరానికి 1,225.43 కోట్లు విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. పెండింగ్‌లో ఉన్న కల్యాణలక్ష్మి దరఖాస్తులతో పాటు కొత్త దరఖాస్తులకు నిధుల విడుదల చేసిన రేవంత్ సర్కార్. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

# పంచాయతీ ఎన్నికలకు కసరత్తు షురూ..



ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్ ఖరారు ఈనెల 29న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం..వచ్చేనెల 6న వార్డుల వారీగా ఓటర్ జాబితను ప్రచురించినున్న రాష్ట్ర ఎన్నికల సంఘం.. 7 నుంచి 13వరకు అభ్యంతరాలు స్వీకరణ.. 9, 10న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం.. 21న తుది ఓటర్ల జాబితా విడుదల.. అక్టోబర్ లో ఎన్నికలకు షెడ్యూల్.. నోటిఫికేషన్..? నవంబర్ రెండవ వారం నుంచి పోలింగ్..?

# సమీక్షా సమావేశం

(అఖండ భూమి) : ఒంగోలులో ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి భూసేకరణపై ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధితులను పరామర్శ

(అఖండ భూమి) : అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ ప్రమాద బాధితులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులతోనూ మాట్లాడి త్వరగా కోలుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి




ఇచ్ఛాపురం,అఖండ భూమి : కోల్కతాలో మహిళా వైద్యురాలిపై జరిగిన హత్యాచారానికి నిరసనగా తెలుగుదేశం పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ల జయదేవ్ యాదవ్ ఆధ్వర్యంలో వివిధ వర్గాల ప్రజలు,యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాసన్నపేట రథం వీధి హాస్పిటల్ రోడ్డు మీదుగా నిరసన ర్యాలీ నిర్వహించారు. యువకులు మహిళలు నల్ల రిబ్బన్లు ధరించి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసి లీలారాని, టిడిపి పట్టణ అధ్యక్షుడు కాళ్ళ ధర్మారావు, కార్యదర్శి నందికజాని టిడిపి శ్రీకాకుళం పార్లమెంట్ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు పూనా సంతోష్ కుమార్, జన్నెల సంతోష్ కుమార్, మహమ్మద్ జిలాని, శాంతినికేతన్ స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి, జే సి ఐ అధ్యక్షుడు షణ్ముఖరావు, వివిధ పాఠశాలల విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ అశోక్ కు బార్ అసోసియేషన్ సన్మానం




ఇచ్ఛాపురం అఖండ భూమి : స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బెందాలం అశోక్ ను ఇచ్ఛాపురం బార్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి సన్మానించి వరుసగా మూడోసారి ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ కు వినతి పత్రాన్ని అందించారు. ఏపీ ల్యాండ్ అక్ట్ ను పూర్తిగా రద్దు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ రహదారిపై నుంచి బెల్లుపడ మీదుగా ఇచ్ఛాపురం కి భారీ వాహనాల రాకపోకల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని , రైల్వే నార్త్ క్యాబిన్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణయ్య రెడ్డి,కార్యదర్శి ఎన్ వి ఎస్ రంగారావు,కోశాధికారి ఆర్ దేవరాజ్ రెడ్డి, సీనియర్ సభ్యులు ఎన్సీ సాహూ, ఎస్ ఎల్ నారాయణ,ఎం సోమశేఖర్ రెడ్డి, డి కృష్ణమూర్తి రెడ్డి, గిన్ని సీతయ్య రెడ్డి,అల్లాడ నారాయణరావు, కామేష్,నాగరాజ్ పాత్రో, బల్ల గోవిందరావు,ఎం రాంబాబు,ఏ బైరాగిరెడ్డి, ప్రహ్లాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను తల్లితో సమానంగా చూసుకోవాలి




ఆలమూరు (అఖండ భూమి):పర్యావరణ పరిరక్షణ కోసం మనం నాటే మొక్కలను తల్లితో సమానంగా చూసుకోవాలని మండల పరిధిలోని పలువురు సర్పంచులు కొనియాడారు. గురువారం ఆలమూరు మండలంలోని జొన్నాడ, గుమ్మిలేరు, చొప్పెల్ల, చెముడులంక గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాల ఆవరణము నందు సర్పంచులు కట్టా శ్రీనివాస్, గుణ్ణం రాంబాబు, దంగేటి చంద్రకళబాపనయ్య, చెముడులంక మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నంలు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, అటవీ విస్తీర్ణం, పచ్చదనం పెంపొందించేందుకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. చెట్లు ఉంటేనే వర్షాలు పుష్కలంగా కురుస్తాయన్న విషయాన్ని గ్రహించి భవిష్యత్‌తరాలకు మనం పునాదులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), నామాల సూరిబాబు, కర్రి సాంబశివారెడ్డి, చింతలపూడి శ్రీనివాస్, చెల్లె ప్రేమ్ కుమార్, ఏపీవో అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు




( అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, ఆగస్టు-22( అఖండ భూమి) : నర్సీపట్నంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు నర్సీపట్నం టౌన్ చిరంజీవి ఫ్యాన్స్ ప్రెసిడెంట్ జాజుల రమణబాబు, కుంచ మణి కిషోర్, చిరంజీవి శ్రీను ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు, రొట్టెలు, పంపిణీ కార్యక్రమం జరిపారు. అనంతరం చిరంజీవి ఫ్యామిలీ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసే కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ అధ్యక్షులు జాజుల రమణబాబు, మనీ కిషోర్, చిరంజీవి శ్రీను మాట్లాడుతూ... సినిమా రంగంలో ఎన్నో ఘనవిజయ చిత్రాలతో ప్రజల, అభిమానుల మనసుల్లో మెగాస్టార్ చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. మా అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరెన్నో ఘనవిజయ చిత్రాల తీయాలని చిరంజీవి ఫ్యామిలీ ఫ్యాన్స్ అందరం కోరుకుంటూ శుభాకాంక్షలు, కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లాడి సురేష్, పూడి చక్రవర్తి, టౌన్ అల్లు అర్జున్ ఫ్యాన్స్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పాల్గొనే కార్యక్రమంగా జరిగిందన్నారు.